# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 5 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 44 | వెల: రూ.7 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## యూపీలో ఘోర ప్రమాదం

### కారును ఢీకొన్న ట్రక్కు.. ఆరుగురు దుర్మరణం



**లక్నో, నవంబర్ 4 (నినాదం):** ఉత్తరప్రదేశ్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బారాబంకిలోని దేవా- ఫతేపూర్ రహదారిపై ట్రక్కు కారును బలంగా ఢకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బారాబంకి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత్ విజయవర్గియ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనిమిది మందితో వెళుతున్న కారును దేవా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ..మిగతా 2లో



## మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

### రైతులకు అందిన సాయంపై జగన్ ఆరా

రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శ

సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది

కృష్ణా జిల్లాలో బాధిత రైతులను కలిసిన జగన్

**విజయవాడ, నవంబర్ 4 (నినాదం):** మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ..మిగతా 2లో

## గ్రామీణ రహదారులకు మహర్దశ

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది.. సాస్కి.. పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.2వేల కోట్లు మంజూరు చేశారు.. ఈ నిధులను వినియోగించి గ్రామాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.*

*- అమరావతి, నవంబర్ 4 (నినాదం)*



### సాస్కి నిధులతో రోడ్ల పునర్నిర్మాణం

పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరగాలి

అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్

రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ ఉండదు అని స్పష్టం చేశారు..రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు ప్రమాణాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నిర్మాణం ప్రారంభమైన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ తప్పనిసరి.. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు జరిగినా, అవకతవకలు నమోదైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరిగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, బలమైన రహదారులు అందించడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. సాస్కి'పథకం ద్వారా నిధులను సద్వినియోగం చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజలకు 'సాస్కి' నిధుల ఫలాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ..మిగతా 2లో




## ఛత్తీస్‌గఢ్‌లో రైలు ప్రమాదం

### ప్యాసింజర్, గూడ్స్ ఢీ.. ఐదుగురు మృతి!

**బిలాస్‌పుర్, నవంబర్ 4 (నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లో రైలు ప్రమాదం జరిగింది. బిలాస్‌పుర్‌లో ప్యాసింజర్, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. అయితే, ప్రమాదానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సిగ్నల్ వ్యవస్థ వైఫల్యం లేదా మానవ తప్పిదం వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రైల్వే అధికారులు ..మిగతా 2లో






## విజయగరంలో స్వల్ప ప్రకంపనలు

**విజయనగరం, నవంబర్ 4 (నినాదం):** విజయనగరం పట్టణ, మండల పరిధిలో మంగళవారం వేకువజామున 4 గంటల 19 నిమిషాల సమయంలో భూమి కొన్ని సెకండ్ల పాటు కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విజయనగరం పట్టణ ప్రాంతం ఆర్ఎంబి జంక్షన్ , కేఎల్ పురం, టౌన్ లో మరికొన్ని ప్రాంతాల్లోను, విజయనగరం మండల పరిధిలో ముడుదాం, అంబటి వలస , చెల్లూరు మరికొన్ని గ్రామాల్లో కూడా భూమి కనిపించినట్లు ప్రజలు తెలిపిన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

### మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్

ఈ నెల 6 నుంచి వరుసగా విచారణలకు సిద్ధం



**హైదరాబాద్, నవంబర్ 4 (నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో ..మిగతా 2లో



## ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం

### పారిశ్రామిక అభివృద్ధికి అతి కీలకం

వచ్చే నెలలోనే ట్రయల్ రన్ నిర్వహిస్తాం

కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్

**విజయనగరం, నవంబర్ 4 (నినాదం):** ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం విమానాశ్రయం నిలుస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. విశాఖ అభివృద్ధిలో భోగాపురం కీలకం కానుందన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. మంగళవారం భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ పనులని రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నాగమాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఉత్తరాంధ్రా సంస్కృతికి ప్రతిబింభంగా భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెలలో భోగాపురం విమానాశ్రయం నుంచి ట్రైయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి ..మిగతా 2లో

## రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

### తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం

ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత



**అమరావతి, నవంబర్ 4 (నినాదం):** రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ..మిగతా 2లో

## సీఎం రేవంత్‌తో జర్మన్ కాన్సుల్ బృందం భేటీ

### డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ



**హైదరాబాద్, నవంబర్ 4 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి ..మిగతా 2లో

## బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

### కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహణ

ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం

**కోల్‌కతా,నవంబర్ 4 (నినాదం):** బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారంనాడు విరుచుకుపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బెంగాలీ మాట్లాడే పౌరులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన 'నిశ్శబ్ద రిగ్గింగ్' అని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మంగళవారనాడు కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీని మమత ముందుండి నడిపించారు. ఆమె మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ టైమ్‌లైన్ ..మిగతా 2లో





## సీఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్‌లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్‌ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.

## ఛత్తీస్‌గఢ్‌లో రైలు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటన బిలాస్‌పుర్ సమీపంలోని లాల్ ఖదాన్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో జరిగింది. గేవ్రా నుంచి బిలాస్‌పుర్ వైపు వెళ్తున్న ప్యాసింజర్ రైలు, గూడ్స్ ట్రైన్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ప్యాసింజర్ రైలు ముందు భాగం గూడ్స్ ట్రైన్‌పైకి ఎక్కింది. ఒక బోగీ పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. 14 మంది గాయపడినట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం, రైల్వే యంత్రాంగం ఘటనా స్థలిలో సహాయచర్యలు చేపట్టాయి. దెబ్బతిన్న రైల్ కోచ్‌ల్లో చిక్కుకున్న వారిని రక్షించాయి. ఈ క్రమంలో నాలుగు మృతదేహాలను వెలికితీశాయి.

### రైల్వే శాఖ దర్యాప్తు

ఈ దుర్ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తు చేపట్టారు. రైల్వే భద్రతా కమిషనర్ స్థాయిలో దర్యాప్తు జరుగుతుంది. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం

మొదటి పేజీ తరువాయి...

రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు. శ్రీకాకుళం, భోగాపురంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విశాఖ పట్నంలో వచ్చే నెలలో జరుగనున్న అంతర్జాతీయ సమ్మిట్‌లో భోగాపురం విమానాశ్రయ పరిసరాల్లో పలు పరిశ్రమల స్థాపనకు తగిన నివేదిక అందజేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ విమానాశ్రయంతో ఇక్కడ పారిశ్రామికంగా ఎంతగానో పురోగతి సాధిసతుందన్నారు.

## బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

మొదటి పేజీ తరువాయి...

పెట్టుకుని మరీ ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. బెంగాల్‌లో 2022లో ఓటర్ రివిజన్ జరిగిందని, అందుకు రెండేళ్లు పట్టిందని అన్నారు. ఇప్పుడు ఎస్ఐఆర్ ప్రక్రియ నెలరోజుల్లోనే పూర్తిచేయాలనుకుంటున్నారని అన్నారు. ఈసీ పారదర్శకత్వను ప్రశ్నిస్తూ... బిహార్ ఎస్ఐఆర్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను గుర్తించారో చెప్పాలన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి అర్హులైన ఒక్క ఓటరును తొలగించినా బీజేపీ ప్రభుత్వ పతనాన్ని తమ పార్టీ చూస్తుందని మమత హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌తో కేంద్రం కుమ్మక్కై ఎస్ఐఆర్ ప్రక్రియను ఒక ఉపకరణంగా వాడుకుంటోందని విమర్శించారు. హిందీ, పంజాబీ మాట్లాడే వాళ్లు ఎలా పాకిస్థానీయులు కాదో బంగ్లా మాట్లాడే వాళ్లు బంగ్లాదేశీయులు కాదని మమత అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ భయాలతోనే ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు తీసుకున్నారని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. లీగల్ ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తే ఢిల్లీలో మెగా నిరసనకు మద్దతుదారులంతా సిద్ధంతా ఉండాలని కోరారు. కాగా, టీఎంసీ నిరసనలపై బీజేపీ మండిపడింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ఇదని ఆక్షేపణ తెలిపింది. అక్రమ వలసదారులను తమ ఓటు బ్యాంకుగా చేసుకున్న మమతా బెనర్జీ ఇప్పుడు వారికి రక్షణ కల్పిస్తున్నారని బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ ఆరోపించారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

మొదటి పేజీ తరువాయి...

ఇంజినీరింగ్ శాఖల అధికారులకి పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు రూ.2 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఆజ్ఞాపించారు. రోడ్ల నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ అధికారులు పరిశీలించాలని హుకుం జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మరో ముందడుగు వేశామని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఏపీలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించడానికి కేంద్రప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చిందని వ్యాఖ్యానించారు. ఈ నిధులతో ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఈ క్రమంలో దెబ్బతిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో ఏపీకి సాస్కి నిధులు సమకూరాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామని సూచించారు. ఈ నేపథ్యంలో సాస్కి నిధుల వినియోగించే



ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి సాస్కి నిధులు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనా, అధికార యంత్రాంగంపైనా ఉందని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దని మార్గనిర్దేశర చేశారు పవన్. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని హుకుం జారీ చేశారు. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలని ఆజ్ఞాపించారు. తాను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్లి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని హెచ్చరించారు,. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయొచ్చు. పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో

తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎప్పటికప్పుడు ఏపీలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తున్నాం. సాస్కి నిధులు విడుదల చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే పక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

మొదటి పేజీ తరువాయి...

ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది..



ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

## జగన్ పర్యటనలో నిబంధలన ఉల్లంఘన

### పోలీసులతో వాగ్వాదానికి దిగిన మాజీ ఎమ్మెల్యే


కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో పోలీసునిబంధనలను వైకాపా నేతలు ఉల్లంఘించారు. డీజే ఏర్పాటు చేయగా.. అనుమతి లేదని పోలీసులు దాన్ని తీయించారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వైకాపా నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని పార్టీ నేతలకు పోలీసులు సూచించారు. గోపువానిపాలెంలో పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్, వైకాపా కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని అనిల్‌కుమార్‌కు చెప్పగా.. పోలీసులతో ఆయన వాగ్వాదానికి దిగారు. జగన్ కాన్వాయ్ కారణంగా పెనమలూరులో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. బందరు రోడ్డులో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఎంత మొర పెట్టుకుంటున్నా వినకుండా ఇష్టారీతిన కాన్వాయ్ ముందుకు సాగుతోంది. ఉయ్యూరులోనూ పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అయింది.



## చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన సుమోటోగా కేసు నమోదు

### మానవహక్కుల సంఘం

**హైదరాబాద్, నవంబర్ 4 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. సోమవారం తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.



## యూపీలో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

ట్రక్కు బలంగా ఢకొట్టింది. దీంతో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఆరుగురు మృతి చెందారు. మెరుగైన చికిత్స కోసం ఇద్దరినీ వేరే ఆసుపత్రికి తరలించాము. కారు, ట్రక్కు రెండు వాహనాలు వ్యతిరేక దిశలో వస్తున్నాయి. అందువల్లే ఈ ప్రమాదం జరిగింది అని ఆయన అన్నారు.

# రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

మొదటి పేజీ తరువాయి...

ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.




వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## హిందూపురంలో వందేభారత్ స్టాప్

### వెల్లడించిన ఎంపి బికె పార్థసారథి

హిందూపురం, నవంబర్ 4 (నినాదం): వందే భారత్ రైలు పది రోజుల్లోపు హిందూపురంలో ఆగుతుందని ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. హిందూపురానికి వచ్చిన ఆయన విలేకరలుతో మాట్లాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తాను రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్నతో మాట్లాడామని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ రైలును ఆపేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. బళ్లారి నుంచి మడకశిర మీదుగా రైల్వే ట్రాక్ పనులు వేగంగా సాగుతాయని అన్నారు. చాకర్లపల్లి రైల్వే గేటువద్ద ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దీనికి రూ.29 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఏడాదిలోపే పనులు పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, రూ.92 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, పట్టణాధ్యక్షులు వెంకటేశ్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

మొదటి పేజీ తరువాయి...

పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, ఆరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి,



ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో
# పాల్గొన్న డిప్యూటీ మేయర్




**హైదరాబాద్, నవంబర్ 4 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో భాగంగా ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవ ర్గం ఎర్రగడ్డ డివిజన్‌లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, సహచర కార్పొరేటర్లు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ప్రజల మద్దతు కోరారు. ప్రచార కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి
### కార్పొరేటర్ శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్త కుండా చూడాలని, వారికి మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ అన్నారు. మియా పూర్ డివిజన్ పరిధిలోని మదినాగూడ సబ్ స్టేషన్ లో విద్యుత్ సమస్యల పై నిర్వహించినటువంటి విద్యుత్ వినియోగదారుల సదస్సులో స్వీకరించిన సమస్యల పరిష్కారం కోరకై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ స్టాలిన్ నగర్ కాలనీలో విద్యుత్ అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ సరఫరా, కొత్త లైన్ ల ఏర్పాటు, కొత్తగా ఏర్పాటు చేవలసిన ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను పెంచవలసిందిగా, విరిగిన కరెంట్ స్తంభాలను మార్చవలసిందిగా విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీ జి ఎస్ పి డి సి ఎల్ సంబంధిత అధికారులు ఏఈ శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ పవన్, ఫోర్మెన్ ప్రసాద్, సిబ్బంది, స్టాలిన్ నగర్ కాలనీ వాసులు రాణి, వెంకటేష్, శ్యామల, నరేష్, రాములు, వేణు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
నల్గొండ బ్రాంచ్ (SOL ID: 03891), మహబూబ్‌నగర్ రీజియన్, మొబైల్: 8019985973.
ఇ-మెయిల్ ఐడి: ubin0803898@unionbankofindia.Bank

**వేలము ప్రకటన**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) చే రుణ సహాయం కల్పించబడిన దిగువ వాహనం (లు) సంబంధిత ఎగవేతదారుగా ఉన్న **శ్రీమతి దోరేపల్లి శోభ అలియాస్ కిన్నెర శోభ భర్త ఏడుకొండలు రెడ్డి** నుంచి స్వాధీనము చేసుకోబడినది అవి అమ్మకానికి లభిస్తాయి. వాహనాలను కొనుగోలు చేసుకోవాలనుకొనే ఆసక్తి గల వ్యక్తిలు భౌతిక తనిఖీ కోసం మరియు వాహనాల వివరాల కోసం దిగువ సంతకముదారును సంప్రదించవచ్చును. **ఆసక్తి గల కొనుగోలుదారులు తమ ఆఫరు లెటరుతో పాటు వాహనానికి బయానాగా రూ. 13,000/- (రూపాయలు పదమూడు వేలు మాత్రమే) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరున నల్గొండ వద్ద చెల్లుబాటు అయేటట్లు తీసిన, తిరిగి ఇవ్వబడే/సర్దుబాటు చేయగలిగే బ్యాంకర్స్ చెక్కును లేదా పే ఆర్డర్ జతపరచి తమ ఆఫర్లు దాఖలు చేయాలి. బయానాకు వడ్డీ చెల్లించబడదు.**
ఆసక్తి గల కొనుగోలుదారులు తమ ఆఫర్లు సీల్డు ఎన్వలప్‌లలో ఉంచి ఎన్వలప్‌పైన "వాహనము నెం. **TS05-UC-5487, Tata Zest XM Q JET-2017** కొనుగోలు కోసం కొటేషన్ అని వ్రాసి దాఖలు చేయాలి. **అది 11.11.2025న సా. 04.00 గం॥లలోగా దిగువ సంతకముదారకు చేరాలి. సీల్డు కొటేషన్లు 12.11.2025న సా. 05.00 గం॥లకు తెరవబడతాయి.** తమ ఆఫర్లు దాఖలు చేసిన కాగోరు కొనుగోలుదారులు ఆసమయములో హాజరు కావచ్చును.
గెలుపొందిన పాటదారులు **కొటేషన్ తెరచిన తేదీ నుంచి 10 (పది) పని రోజులలో లేదా బ్యాంకు పొడిగించిన అట్టి ఏ సమయములోపలనైన కోట్ చేసిన పూర్తి ధరను చెల్లించాలి.** లేనిచో బయానా స్వాధీనము చేసుకోబడి వాహనము(లు) వెంటనే విక్రయించబడతాయి. **వాహనాలు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** పద్ధతి మీద విక్రయించబడతాయి. అవి బ్యాంకు నిర్ణయించిన రిజర్వు ధరకన్న తక్కువకు విక్రయించబడవు. ఏకారణము చూపకుండా అన్ని లేదా ఏ ఆఫరు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు దిగువ సంతకముదారుకు హక్కు కలదు.

| క్ర.సం. | వాహన వివరణ | రిజిస్ట్రేషన్ నెం. | రిజర్వు ధర |
|---|---|---|---|
| 1. | Model: Tata Zest XM Q JET-2017<br>Maker Name:TATA Motors<br>Manufacture Year:2017 | TS05-UC-5487 | రూ. 1,30,000/- |

తేది: 04.11.2025
ప్రదేశము: నల్గొండ
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
నల్గొండ -2 బ్రాంచ్ (SOL ID: 03891)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ప్రజా ఉద్యమ చైతన్య
# గళం ప్రజా నాట్యమండలి
### రాష్ట్ర మహా సభల సందర్బంగా జానపద కళల పోస్టర్ ఆవిష్కరణ




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్4,(నినాదం):** ప్రజానాట్యమండలి అంటేనే కళ కళ కోసం కాదు.. కళా ప్రజల కోసమని వెలుగెత్తి చాటిన గొప్ప అభ్యుదయ సంఘం.! రాష్ట్ర మూడవ మహాసభలు జరగనున్న సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో జ్వాలా శివ యూట్యూబర్, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు లక్ష్మణ్ అడ్వకేట్ రవి సారాధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే జానపద కళలకు ప్రత్యేకత ఉందని ఆ జానపద కళారూపాలను ప్రత్యామ్నాయంగా చూపిస్తూ జానపద ఉత్సవాలలో జరపడం గొప్ప శుభ కార్యక్రమం అని వారు అన్నారు. ఎంతోమంది ప్రజలను చైతన్యవంతులు చేస్తూ కల కోసం కళాకాదు కళా ప్రజల కోసమని. ఆనాటి కాలం నుండి నేటి వరకు. ఎన్నో ఉద్యమాలు పోరాటాలకు తన కలాన్ని గలాన్ని నాటకాలు నృత్యరూపకాలని ప్రజల బాధలు కష్టసుఖాలను పీడిత ప్రజల విముక్తి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటికీ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో రకాల కళారూపాలను ప్రదర్శిస్తున్న ప్రజానాట్యమండలి ఈ మహాసభల్లో మళ్లీ ఓ కొత్త నూతన కార్యక్రమాలను తీసుకుపోతుందని భవిష్యత్తులో అనేక రకాల కొత్త రూపాంతరం చెందబోతుందని తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొండూరి భాస్కర్. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల రాము, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. పాల్గొన్నారు

## బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో
# 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
### బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో
### డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత




**జవహర్ నగర్, నవంబర్ 4 ( నినాదం):** బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కాప్రా డిప్యూటీ తాసిల్దార్ కు జవహర్ నగర్ బిసి ఐక్యవేదిక నాయకులు వినతి పత్రం సమర్పించారు. బీసీల రిజర్వేషన్ సాధన పిలుపుమేరకు జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరుతూ కాప్రా డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ కన్వీనర్లు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం పతియేట 40 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాలను ప్రభుత్వం ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం మీదికి ఒత్తిడి తీసుకువచ్చి పార్లమెంటులో బీసీ బిల్లు అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు సోమాచారి, వెంకటాచారి, దేవేందర్, సురేష్, కేకే చారి, ప్రసాద్, నరసింహ, నరేష్ గౌడ్, అశోక్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగారంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**కీసర, నవంబర్ 04, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి గోధుమకుంట ఎలిఫెంట్ ఎంక్లేవ్ కాలనీ వాసుల పిలుపు మేరకు 10 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, గోధుమ కుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి, ప్రవీణ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి, గోధుమకుంట మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్, కందాడి శ్రీనివాస్ రెడ్డి, చీర శ్రీశైలం, కాలనీ అధ్యక్షుడు నాగభూషణం, ట్రెజరర్ రాహుల్, ప్రసాద్, రాజేష్, అనిల్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు





**వికారాబాద్, నవంబర్ 4(నినాదం):** ప్రజాపాలనలో అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటి సీఎం ఇల్లు ముట్టడి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ ను పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల 8500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజురీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. 23, 24 విద్యాసంవత్సరం 2000కోట్లు,24, 25 విద్యాసంవత్సరం -2100 కోట్లు 25, 26 విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. మొత్తం 10,400 కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పారు. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు 300 కోట్లు, దీపావళి 900 కోట్లు నవంబర్ నెలలో 300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వాటిలో 300కోట్లు చెల్లించారని అన్నారు.మిగతా బకాయిలు చెల్లించలేదని ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో, హస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారని, మరోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలనే ఆలోచనలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల కు యాజమాన్యాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కామాటి కార్మికుడి హరి
# కుటుంబాన్ని ఆదుకోవాలి : సీఐటీయూ



**మహేశ్వరం, నవంబర్ 4( నినాదం) :** మరణించిన హరి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుడికి ప్రభుత్వం మరియు జిహెచ్ఎంసి అధికారులు ఆదుకోవాలని సిఐటియు హైదరాబాద్ సౌత్ జిల్లా కృష్ణ నాయక్ మరియు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ కృష్ణ నాయక్ కిషన్ మాట్లాడుతూ.. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు రోజువారీగా హరి అనే మున్సిపల్ కార్మికుడు రోజువారీగా జంగంమెట్ డివిజన్ ఫలక్నుమా రైల్వే స్టేషన్ రోడ్డు పై కామాటిగా పనిచేసేవాడు ఈరోజు ఉదయం అటెండర్స్ వేసుకొని 6 గంటలకు వీధి నిర్వాణలో రోజువారిగా పనిచేస్తుండగా సమయంలో హఠాత్తుగా మరణించడం జరిగింది. జిహెచ్ఎంసి అధికారులు వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి పారిశుద్ధ కార్మికుడు హరి చేస్తున్న పని వారి కుటుంబ సభ్యులకు వెంటనే ఇవ్వాలని మరియు డబల్ బెడ్రూమ్ ఇల్లు సంబంధించిన ఎక్స్గ్రేయా ప్రకటించాలని సిఐటియు సౌత్ జిల్లా నాయకులు సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులకు సమస్య లేకుండా జిహెచ్ఎంసి అధికారులు చూడాలని వారిపై ఇప్పటికే అనేక రకాలుగా పని భారాలు మోపుతున్నారు చాలామంది కార్మికులు రోడ్డుపై యాక్సిడెంట్ కారణాలతో మరణిస్తున్నారు వాటితో పాటు కొందరికి యాక్సిడెంట్ వల్ల ఇంటికి పరిమితం అవుతున్నారు ఎలాంటి సంఘటనలు కార్మికుల పైన జరగకుండా ప్రభుత్వం మరియు జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు చనిపోయిన ఘటన స్థలాల్లోకి జిహెచ్ఎంసి చంద్రయనగుట్ట జోన్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ కూడా వారు కూడా సానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా తమ వైపు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు వీటితో పోలీసు వాళ్ళ సహకారంతో మరణించిన హరి డెడ్ బాడీని ఉస్మానియా పోస్టార్టంకి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిషన్ నాయక్ రామ్ కుమార్ రాజేష్ శ్రీను మరియు సూపర్వైజర్ వెంకటేష్ మున్సిపల్ కార్మికులు సుగుణ లక్ష్మి చిట్టి ఘమాని బుజ్జి తదితరులు పాల్గొన్నార

## టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిపై
# ఉప కమిషనర్‌కు పుష్పాల భాస్కర్ ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 4 (నినాదం) :** జీడిమెట్ల పరిధి ప్రాగాటూల్స్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ద్వారా ఫిర్యాదు చేసినందుకు, కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ( టి పి ఎస్ ) అధికారి మధు కుమార్ తనను అవమానకరంగా మాట్లాడి మానసిక వేదనకు గురిచేసినట్లు సూరారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పుష్పాల భాస్కర్ సర్కిల్ పక్క కమిషనర్ నరసింహ కు ఫిర్యాదు చేశారు. పుష్పాల భాస్కర్ మాట్లాడుతూ ప్రాగాటూల్స్ కాలనీలో కమర్షియల్ షట్టర్ల నిర్మాణంకు జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా జరుగుతుండడంతో సమాచార హక్కు చట్టం ద్వారా (ఆర్టిఐ) నేను అధికారులకు ఫిర్యాదు చేశాను. కానీ జి హెచ్ ఎం సి టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న మధు కుమార్ నా ఫిర్యాదును పట్టించుకోకపోగా డబ్బులు వసూలు చేయడానికి ఫిర్యాదు చేశారా అంటూ హేళన చేస్తూ అభ్యంతరకరంగా ప్రవర్తించా రు. ప్రజలు న్యాయం కోరితే సంబంధిత అధికారులు అవమానపరుస్తూ, అవమానించడం తగదు" అని అన్నారు.నగర పౌరులుగా మనం అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడం మన హక్కుఅని సమస్యలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరితే అధికారులు ప్రజల సమస్యలు విని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొందరు అధికారులు తమ బాధ్యతను విస్మరిస్తు ఫిర్యాదుదారులపై దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్యగా పేర్కొంటూ ఉప కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానన్నారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ న్యాయమైన విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నానని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారిపై విచారణ జరపాలని, ప్రజలకు గౌరవంగా వ్యవహరించే విధానాన్ని జి హెచ్ ఎం సి అమలు చేయాలని ఫిర్యాదులో కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం ఫిర్యాదు చేసిన వ్యక్తులతో అధికారుల ప్రవర్తనలో మార్పు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ గ్రంథాలయానికి స్థలం కేటాయించాలని వినతి
### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్



**జవహర్ నగర్, నవంబర్ 4 (నినాదం):** డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ గ్రంథాలయానికి స్థలం కేటాయించాలని కోరుతూ కాప్రా ఎమ్మార్వో రాజేష్ కు ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లోని సర్వేనెంబర్ 340లో గల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కాపాడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయానికి కేటాయించాలని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. "చుట్టూ నీరు ఉన్నా తాగలేని దుస్థితి నేల కొని ఉంది " అనే చందంగా జవహర్ నగర్ లో పూర్తిగా ప్రభుత్వ భూములే ఉన్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయ భవనానికి స్థలం కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఎమ్మార్వో సుచరితకు వినతి పత్రం సమర్పించి ఏడాది గావస్తున్న ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. జవహర్ నగర్ జనాభాకు అనుగుణంగా గ్రంథాలయం లేదని చదువుకునే యువత పెడదారి పట్టకుండా గ్రంథాలయాలు ఎంతో తోడ్పడతాయన్నారు. సర్వేనెంబర్ 340 లో గల ఖాళీ స్థలం కబ్జాలకు గురికాకుండా అధికారులకు చర్యలు తీసుకొని గ్రంథాలయానికి కేటాయించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఎమ్మార్వో రాజేష్ కు తెలియజేశారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బీఎస్పీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ
# అధ్యక్షుడిగా కొండపలకల సంపత్

**సిద్ది పేట(నినాదం):** బహుజన్ సమాజ్ పార్టీ సిద్ది పేట అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొండపలకల సంపత్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపట్ల ఈశ్వర్ ఆదేశాలనుసారం సిద్ది పేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన కొండపలకల సంపత్ కు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బహుజన వాదాన్ని గ్రామ గ్రామాన పరిచయం చేస్తూ మహాత్మా పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సీరామ్ పని విధానంతో పార్టీని గ్రామ గ్రామాన విస్తరిస్తానని తెలిపారు

# మార్కెట్ యార్డ్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం





### క్వింటా మొక్కజొన్న ప్రభుత్వ ధర రూ 2400
### దళారుల కట్టడికి మూడు శాఖల
### అధికారులు పని చేయాలి : ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, నవంబర్4 నినాదం:** ఇల్లందు వ్యవసాయం మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు లబ్ధి చెకుర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ. 2400 గా నిర్ణయించి కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లాభం పొందాలన్నారు. అయితే కొందరు వ్యక్తులు ప్రభుత్వం ఇటు అధికారులపై లేనిపోని మాటలు చెబుతూ ఇల్లందు పరిసర ప్రాంతాలలో వారే సొంతంగా ధర నిర్ణయంచి, కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం తన వద్ద ఉందన్నారు. రైతులను దోచుకోని, ఆర్థికంగా నష్టపరచాలని చూస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో రైతుల పంటకు గిట్టుబాటు ధర రాకుండా ఇబ్బందులకు గురి చేసే దళారీ వ్యవస్థ ప్రవేట్ కౌంటర్లపైపై నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్, వ్యవసాయ, సహకార సంఘాల అధికారులకు సూచించారు. ఈ మూడు శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిఘా ఉంచి దాడులు చేసి వీటీ కట్టడి చేయాలని ఆదేశించారు. అదేవిదంగా ప్రభుత్వ గిట్టుబాటు ధర గూర్చి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు వారి పంటలను గ్రామాల్లో కాకుండా మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, డిఎస్పి ఎన్ చంద్రభాను, మార్కెఫేడ్ డియం సునిత, ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, వ్యవసాయ శాఖ ఏడిఏ లాల్ చంద్, ఏఓ సతీష్, మార్కెట్ కమిటి సెక్రటరి సుచిత్ర, మానిటరింగ్ ఆఫీసర్ రాజేష్, సోసైటి డైరెక్టర్లు కిన్నెర నర్సయ్య, బండారి శ్రీను, రావుల రమేష్, ఇర్ప మల్లమ్మ, కునుసోత్ రాము, గుంటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, నాయకులు పూనెం సురేందర్, కాకటి భార్గవ్, తాటి భిక్షం, పులి సైదులు, మూతి కృష్ణ అరెం కిరణ్, పాయం కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచులు కల్తీ పద్మ, పాయం లలిత, ధనసరి స్రవంతి, చీమల వెంకటేశ్వర్లు, మాజీ యంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, వ్యవసాయ శాఖ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

## గుండాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్



**గుండాల, నవంబర్ 04 (నినాదం):** మణుగూరు పట్టణంలో మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ భవనం అని పిలవబడే కార్యాలయం పైన జరిపిన దాడిని కండిస్తూ నిన్న బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడిన మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. గుండాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్, ఈ సందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీ జెండాపై గెలిచి తర్వాత వారి స్వలాభం కోసం గులాబీ కండువా కప్పుకుని తల్లి పాలు తాగి రొమ్ము మీద తన్నిన మాదిరి నీ గెలుపుకి కారణమయిన కాంగ్రెస్ పార్టీ కి సంబందించిన కార్యాలయాన్ని కబ్జా చేసి BRS భవన్‌గా మార్చుకున్న మీ నాయకుడా ఈరోజు దాడిని ఖండించేది. ఏ అధికారం లేని నాడు కూడా మా పార్టీ కార్యాలయం మాకు కావాలని పోరాడిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకే సొంతం అధికారం ఉన్నా లేకున్నా ఆ భవనం కాంగ్రెస్ పార్టీ కి మాత్రమే సొంతం అయిదేండ్లుగా మా భవనాన్ని మాకు లేకుండా చేసి మా ఓపిక ను పరీక్షించిన మీకు మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులం అంతా కలిసి బుద్ధి చెప్పే కార్యక్రమం నిర్వహించాం. మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే వారి కార్యాలయాన్ని నాడు కబ్జా చేసుండకపోతే నేడు ఈ పరిస్థితి మనకు వచ్చేది కాదుగా అని మీ నాయకుడ్ని ప్రశ్నించండి.అయినా మొదట ఆజ్యం పోసిందే మీ నాయకుడు కదా అని ప్రశ్నిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎలాంటి కేసులకు భయపడేది లేదని మా భవనాన్ని మేము స్వాదీన పర్చుకోవడం కూడా నేరమేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పవన్ కళ్యాణ్, వాజీద్ పాషా, ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్ సోషల్ మీడియా నాయకులు మండలోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో పాడి ఆవులు మృతి



**కల్వకుర్తి, నవంబర్ 4 (నినాదం) :** పిడుగుపాటుతో పాడి ఆవులు మృతి చెందిన సంఘటన కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ లింగమయ్య మూడు పాడి ఆవులతో జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు.రోజులాగే లింగమయ్య పొలం వద్ద ఆవులను మేపి సోమవారం సాయంత్రం షెడ్డులో ఆవులను కట్టేసి ఇంటికి వచ్చారు. మంగళవారం ఉదయం పాలు పితకడానికి రైతు లింగమయ్య వెళ్ళి చూడగా మూడు ఆవులు విగతజీవిగా పడి ఉండడం చూసి, రైతు ఇకపై జీవనం ఎలా కొనసాగించాలంటూ బోరున విలపించాడు.రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పాటుతో సుమారు రూ. 2 లక్షల పైగా విలువ చేసే మూడు పాడి ఆవులు మృతి చెందడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సహయం చేసి ఆదుకోవాలని లింగమయ్య కోరాడు.

## అన్నం సేవా ఫౌండేషన్‌లో అఖండ హరినామ సంకీర్తన



**ఖమ్మం, నవంబర్ 04(నినాదం):** కార్తీక పౌర్ణమి పర్వదినము శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర భక్తమండలి సమాజం శ్రీ మాన్ గొట్టిపర్తి శివాజీ గురువు భక్త బృందం అధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అనే నామస్వరంతో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ అన్నం శ్రీనివాసరావు , షేక్ నాగుల్ మీరా , ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు పత్తి కొనుగోలుకు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్ష





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 3(నినాదం):** నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం పత్తి కొనుగోలుపై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకో వద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్. కాటన్ ఇండస్ట్రీస్ గోదవర్తి శ్రీనివాసరావు, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ





## ఇంచార్జ్ కలెక్టర్ శ్రీజ

### రేపటివరకు మండల, గ్రామ కమిటీలను నియమించాలి

### చేపపిల్లల పంపిణీపై సమీక్ష

**ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 4 (నినాదం):** నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. శ్రీజ మాట్లాడు తూ చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుం డా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని సూచించారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 -40 ఎం.ఎం., 80-100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ మండల వ్యవసాయ అధికారి, ఫిషరిస్ కో ఆపరేటివ్, ఆపరేటివ్ సోసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీ-మత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 -40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకెట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరిం చుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరు ల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్ర మానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. మత్స్యకార కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్లలు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రతి రోజూ చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## సమాజంలోని అన్ని వర్గాలకు..

# వాసవి క్లబ్ సేవలు

### ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలురి రమేష్ బాబు





**కల్వకుర్తి, నవంబర్ 4 (నినాదం) :** సమాజంలోని అన్ని వర్గాలకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలురి రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో అనేక సేవలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించింది అన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్ల స్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఖమ్మం ఎంపీకి ఆహ్వానం



**ఖమ్మం, నవంబర్ 04(నినాదం):** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉండాలి





## నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

### నాయీ బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ

**ఖమ్మం, నవంబర్ 4 (నినాదం):** తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**పాలేరు నవంబర్ 04(నినాదం):** నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం, అనసాగరం గ్రామలలో డీసీసీబీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు,మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో రైతులు పండించిన పంటలను అమ్మటం కోసం ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి ఏవో,రాధా,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురేపల్లి రవి,మేళ్లచెర్వు నాగేశ్వరావు,వెంకటేశ్వర్లు,, ఏ ఈ ఓ అరవింద్, రైతులు గుడవర్తి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

## ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచనలు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 4 (నినాదం):** జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రభుత్వ విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల హాజరు, పరీక్షల సన్నద్ధతపై అధికారులు, కేజీబీవీ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓలతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి చదివే ప్రతి విద్యార్థి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.విద్యార్థుల తల్లిదండ్రులతో వారానికి రెండుసార్లు సంప్రదించి పిల్లల చదువుపై ఫాలోఅప్ చేయాలని, ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను పునరావృతంగా బోధిస్తూ ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్‌లో వంద శాతం నమోదై హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని 90 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గైర్హాజరు విద్యార్థులను వ్యక్తిగతంగా ఫాలోఅప్ చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థికి అపార్ నంబర్ ఉండేలా చూడాలని, సమస్యలు ఉన్నచో వెంటనే పరిష్కరించాలని డాక్టర్ శ్రజ ఆదేశించారు. యుడైస్ పోర్టల్‌లో ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలని, మండల విద్యాధికా రులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా హైస్కూల్ హెడ్ మాస్టర్ల హ్యాండ్‌బుక్‌ను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు

# టీకాలతోనే గాలికుంటు వ్యాధి నివారణ



**కల్వకుర్తి, నవంబర్ 4 (నినాదం) :** పశువులకు సమయానికి టీకా వేస్తే గాలి కుంటు వ్యాధిని నివారించవచ్చని రాష్ట్ర మానిటరింగ్ టీం డాక్టర్ వెంకటయ్య గౌడ్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, తెలిపారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో పశువులకు టీకా వేసి, రాష్ట్ర మానిటరింగ్ టీం వెంకటయ్య గౌడ్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 14వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకితే పశువులలో ఉత్పాదక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందన్నారు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గాలికుంటు వ్యాధి తీవ్రత అధికమైతే పశువులు మరణించే అవకాశం ఉందన్నారు. మొదటి దశలోనే వ్యాధిని గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ భాస్కర్ రెడ్డి, మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజ్, సిబ్బంది జె వి ఓ రాజు, ప్రణీత, ఆంజనేయులు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 4 (నినాదం) :** అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమితులైన బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గా ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ మాజీ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణు రాజ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా సుదర్శన్ రెడ్డి ని నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

**సాస్కి నిధులతో రోడ్ల పునర్నిర్మాణం**

**తక్షణమే పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్దరణ**

**నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరగాలి**

**అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్**



**హైదరాబాద్, నవంబర్4(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది.. సాస్కి.. పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2వేల కోట్లు మంజూరు చేశారు.. ఈ నిధులను వినియోగించి గ్రామాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ , గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ ఉండదు అని స్పష్టం చేశారు..రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు ప్రమాణాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నిర్మాణం ప్రారంభమైన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ తప్పనిసరి.. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు జరిగినా, అవకతవకలు నమోదైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరిగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికి పటిష్టమైన, బలమైన రహదారులు అందించడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. సాస్కి'పథకం ద్వారా నిధులను సద్వినియోగం చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజలకు 'సాస్కి' నిధుల ఫలాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులకి పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు రూ.2 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఆజ్ఞాపించారు. రోడ్ల నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ అధికారులు పరిశీలించాలని హుకుం జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మరో ముందడుగు వేశామని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఏపీలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించడానికి కేంద్రప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చిందని వ్యాఖ్యానించారు. ఈ నిధులతో ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఈ క్రమంలో దెబ్బతిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో ఏపీకి సాస్కి నిధులు సమకూరాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామని సూచించారు. ఈ నేపథ్యంలో సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి సాస్కి నిధులు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనా, అధికార యంత్రాంగంపైనా ఉందని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజక వర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దని మార్గనిర్దేశర చేశారు పవన్. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని హుకుం జారీ చేశారు. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలని ఆజ్ఞాపించారు. తాను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్లి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని హెచ్చరించారు,. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయొచ్చు. పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎప్పటికప్పుడు ఏపీలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తున్నాం. సాస్కి నిధులు విడుదల చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే పక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

# జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘన

**పోలీసులతో వాగ్వాదానికి దిగిన మాజీ ఎమ్మెల్యే**



**విజయవాడ, నవంబర్4(నినాదం):** కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో పోలీసునిబంధనలను వైకాపా నేతలు ఉల్లంఘించారు. డీజే ఏర్పాటు చేయగా.. అనుమతి లేదని పోలీసులు దాన్ని తీయించారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వైకాపా నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని పార్టీ నేతలకు పోలీసులు సూచించారు. గోపువానిపాలెంలో పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్, వైకాపా కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని అనిల్‌కుమార్‌కు చెప్పగా.. పోలీసులతో ఆయన వాగ్వాదానికి దిగారు. జగన్ కాన్వాయ్ కారణంగా పెనమలూరులో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. బందరు రోడ్డులో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఎంత మొర పెట్టుకుంటున్నా వినకుండా ఇష్టారీతిన కాన్వాయ్ ముందుకు సాగుతోంది. ఉయ్యూరులోనూ పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అయింది.

# మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

**రైతులకు అందిన సాయంపై జగన్ ఆరా**

**రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శ**

**సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది**

**కృష్ణా జిల్లాలో బాధిత రైతులను కలిసిన జగన్**





**విజయవాడ, నవంబర్4(నినాదం):** మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.


**SBI** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్ఎఆర్‌బి హైదరాబాద్-05172
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, 2వ అంతస్తు, టీఎస్ఆర్‌టిసి కమ్యూటర్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్, ఫోన్: 040-24651352,
ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

తేది: 04.11.2025

**స్థిర మరియు చరాస్తి అమ్మకానికి నోటీసు**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 6(2) క్రింద)**

దిగువవారికి,

**మెస్సర్స్ శ్రీ విజయ లక్ష్మి పుల్వెరైజర్స్**, సర్వే నెం. 325/1, 326, 327, 328, అనంతరాజుపేట గ్రామం, రైల్వే కోడూరు గ్రామం & మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516101. **శ్రీమతి కాకర్ల సుమతి**, ఇంటి నెం. 8/308, గాంధీ నగర్, రైల్వే కోడూర్ గ్రామం మరియు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516101. **శ్రీమతి కాకర్ల విజయశ్రీ**, ఇంటి నెం. 8/308. గాంధీ నగర్, రైల్వే కోడూర్ గ్రామం మరియు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516101. **శ్రీ అనిల్ కుమార్ రెడ్డి**, ఇంటి నెం. 8/308, గాంధీ రైల్వే కోడూర్ గ్రామం మరియు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516101.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)తో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవపెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనము** చేసుకొని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయి ఉన్న మొత్తము **తేది: 04.11.2025 నాటికి రూ. 4,19,34,438/- (రూపాయలు నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది మాత్రమే)** మరియు **05.11.2025** అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, మొ॥గు॥ కలుకొని రుణగ్రహీత **శ్రీ విజయ లక్ష్మి పుల్వెరైజర్స్** వారి నుండి వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అదే" "ఏది ఎలా ఉందో అది అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అది మొత్తం"** ప్రాతిపదికన **తేది: 05.11.2025**న అమ్మబడును.

**రిజర్వు ధర: రూ. 53,00,000/- (రూపాయలు యాభై మూడు లక్షలు మాత్రమే) మరియు బయానా: రూ. 5,30,000/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై వేలు మాత్రమే)**

**తాకట్టు రుణభారములు ఏవైన ఉంటే వాటితో కలుపుకొని ఆస్తుల యొక్క సంక్షిప్త వివరణ**

మెస్సర్స్ శ్రీ విజయలక్ష్మి పుల్వేరైజర్స్ పేరున రిజిస్టర్డ్‌చేయబడి ఎస్ఆర్ఓ పుల్లంపేట వద్ద రిజిస్టర్డ్‌చేయబడిన సేల్ డీడ్ నెం. 3135/2011, తేది: 26.11.2011 ప్రకారం కడప జిల్లా, పుల్లంపేట సబ్ జిల్లా, కోడూర్ మం॥, అనంతరాజుపేట గ్రామ పంచాయతీ మరియు గ్రా॥ వద్ద సర్వే నెం. 325/1లో ఎ. 0.15 సెంట్లు, సర్వే నెం. 326/2లో ఎ. 0.65 సెంట్లు, సర్వే నెం. 327/1లో ఎ. 0.15 సెంట్లు, సర్వే నెం. 328/5లో ఎ. 0.26 సెంట్లు, సర్వే నెం. 328/2లో ఎ. 0.26 సెంట్లు, మొత్తం ఎ. 1.47 సెంట్ల వద్ద ఎ. 1.47 సెంట్లు లేదా 0.595 హెక్టార్ల విస్తీర్ణముతో ఫ్యాక్టరీ భూమి, భవనం, ప్లాంట్ & మిషనరీ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఐకాన్ మినెరల్స్ కు చెందిన భూమి, **పడమర:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పి. కృష్ణ మూర్తి (అమ్మకందారు) కు చెందిన భూమి.

**ప్లాంట్ & మిషనరీ:**

ఎ) 5 నుండి 6 టన్నుల సామర్థ్యం కలిగిన నాలుగు రోలర్ పల్వరైజింగ్ మిల్లు పూర్తి సెట్టింగ్
బి) మోటారు లేకుండా 16'×9" జా క్రషర్
సి) బెల్ట్ కన్వేయర్
డి) మోటార్లు, కంట్రోల్ ప్యానెల్‌లు, కెవిఎఆర్ మొదలైన వాటితో సహా విద్యుత్ వస్తువులు పూర్తి చేయబడ్డాయి
ఇ) డిపి నిర్మాణంతో సహా ట్రాన్స్‌ఫార్మర్ సెటప్ పూర్తయింది
ఎఫ్) ఇఓటి క్రేన్

**ఆస్తి ఐడి: SBIN200004953638**
**రిజర్వు ధర: రూ. 53,00,000/-, బయానా: రూ. 5,30,000/-**
**తేది: 21.11.2025 వేలం సమయం: ఉ. 11.00 గం॥ల నుండి మ. 3.00 గం॥ల వరకు. బిడ్డు పెంపుదల: రూ. 50,000/-**

**గమనిక:**

1) బ్యాంకు తనఖా నుండి మాత్రమే ఉచితంగా వేలం కొనుగోలుదారుకు సరైన సమాచారం అందించబడుతుంది. ఇతర అన్ని క్లెయిమ్‌లు, ఏవైనా ఉంటే, కొనుగోలుదారుడే పరిష్కరించుకోవాలి.
2) వర్తించే స్టాంప్ డ్యూటీలు/అదనపు స్టాంప్ డ్యూటీ/బదిలీ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, పన్ను, రుసుము, చట్టబద్ధమైన/చట్టవిరుద్ధమైన బకాయిలు, పన్నులు, జీఎస్‌టి, రేట్లు, అసెస్‌మెంట్‌లు, ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటి చెల్లింపు విజయవంతమైన బిడ్డర్ యొక్క ఏకైక బాధ్యత మాత్రమే.
3) అటువంటి చట్టబద్ధమైన/చట్టబద్ధం కాని క్లెయిమ్‌లను వారి స్వంత బాధ్యతతో నిర్వహించడం మరియు పరిష్కరించడం బిడ్డర్ బాధ్యత.
4) ఏదైనా కారణం & పరిస్థితుల కారణంగా అమ్మకం రద్దు చేయబడితే, బ్యాంకు బాధ్యత ఎటువంటి వడ్డీ, నష్టపరిహారం లేదా పరిహారం లేకుండా డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి మాత్రమే పరిమితం చేయబడుతుంది.

ఇ-వేలము బ్యాంకు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ **https://baanknet.com** ద్వారా నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం వెబ్‌సైట్‌లో తమంతట తాము నమోదుచేసుకున్నారని మరియు **https://baanknet.com** లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి.

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ డాక్యుమెంట్లను సమర్పించడం, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ కొరకు నియమ నిబంధనలు మొదలైన వాటి కోసం వెబ్‌సైట్: **https://www.baanknet.com** ను సందర్శించవచ్చును.

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమనిబంధనలు కోసం, దయచేసి వెబ్‌సైట్ **https://baanknet.com** లింక్‌ను చూడండి

తదుపరి వివరాల కొరకు దయచేసి 25.09.2025న సా. 05.00 గం॥లకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదైన పని దినమున దిగువ అధికారులను సంప్రదించవచ్చును.

**శ్రీ టి.ఎం. జయరాముడు, ఛీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 9494431902**
**శ్రీ ఎస్ ప్రతీక్ యాదవ్, మేనేజర్, మొబైల్ నెం. 7981035599.**

తేది: 04.11.2025
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**TENALI - PRAKASAM ROAD**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**04.02.2026** నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground floor, Door No:7-5-12 D, Lectures Colony Revenue Ward, Ward No .26, Gaganammapet, Thenali Prakasam Road, Guntur District, Andhra Pradesh State, Pin - 522201.
Phone No - 08644229377, 09188904194, 08138910854.
Email id : mgpra1801@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**PARTHIPADU**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**04.02.2026** నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground floor, Door No:1-16A, Opp Union Bank of India, BK Reddy Complex, Main Road, Prathipadu, Guntur District, Andhra Pradesh State, Pin 522019.
Phone No - 08632280256, 09188904211, 09633017212.
Email id : mgpar2654@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


# రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

**తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం**

**ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత**



**అమరావతి, నవంబర్4 (నినాదం):** రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# శివకేశవులకు ప్రీతిపాత్రం పౌర్ణమి

**• కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైన రోజు**



**తిరుమల, నవంబర్4(నినాదం):** ఏడాదిలో పవిత్రమైన మాసాలు చాలానే ఉన్నాయి. అయితే కార్తీక మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో అన్ని రోజులు పవిత్రమైనవే. ఈ మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి.. మహాశివరాత్రితో సమానమైన రోజని పండితులు చెబుతారు. ఈ పౌర్ణమి.. శివకేశవులు ఇద్దరికి అత్యంత ప్రీతికరమైన రోజని అంటారు. అలాంటి ఈ కార్తీక పౌర్ణమి వేళ.. భక్తులంతా 365 వత్తులతో శివాలయంలో దీపారాధన చేస్తారు. కార్తీక పౌర్ణమి.. మహాశివరాత్రితో సమానమని పండితులు చెబుతారు. అందుకే పౌర్ణమిరోజు సముద్ర, నదీ స్నానాలకు భక్తులు పోటెత్తుతారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అందులో భాగంగా.. 365 వత్తులతో దీపారాధన చేస్తారు. ఇక ఈ రోజు.. కేదారేశ్వర స్వామి, సత్యనారాయణ స్వామి వ్రతాలు, కార్తీక నోములు సైతం భక్తి శ్రద్ధలతో నోచుకుంటారు. ఈ రోజు ఈ పూజలు చేయడం వల్ల విశేష ఫలితాలను భక్తులు అందుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజు తెల్లవారు జామునే నిద్ర లేచి.. పవిత్ర స్నానం ఆచరించి పరమ శివుడు, మహా విష్ణువు, శ్రీలక్ష్మీని పూజించాలి. నదిలో దీపాలను దానం చేస్తే మంచిది. అలా కుదరకుంటే ఆలయంలోనైనా దీపాన్ని దానం చేయాలి. విష్ణు సహస్ర నామాలతోపాటు లలితా సహస్ర నామాలు సైతం పారాయణం చేస్తే మంచి జరుగుతుంది. చంద్రుడికి పచ్చిపాలను నీటిలో కలిపి అర్పిస్తే విశేష ఫలితాలు పొందవచ్చు. కార్తీక పౌర్ణమి వేళ.. గోదానం చేయడం వల్ల మంచి ఫలితాలు అందుకోవచ్చు. బెల్లం, దుస్తులను పేదలకు దానం చేయడం వల్ల శుభం జరుగు తుంది. ఇలా దీపం వెలిగించడం వల్ల పుణ్యం లభిస్తుందంటారు. అంటే ఏడాదికి 365 రోజులు. ఒక్కోరోజుకు ఒక్కో వత్తిగా పరిగణిస్తారు. ఈ దీపాలను అరటి దోసలో పెట్టి నదులు, దేవాలయాల్లోని కోనేటిలలో వదులుతారు. ఈ పౌర్ణమి రోజు దీపం వెలిగిస్తే.. అశ్వమేధయాగం చేసినంత ఫలితం లభిస్తుందంటారు. ఈ 365 వత్తులను ఇంటి ముందు తులసికోట వద్ద వెలిగిస్తే.. సర్వదోషాలు తొలగిపోతాయని చెబుతారు. ఈ కార్తీక పౌర్ణమి రోజు.. మృత్యుంజయ మంత్రాన్ని పఠించాలని భక్తులకు పండితులు సూచిస్తున్నారు. అది కూడా 108 సార్లు పఠించాలని స్పష్టం చేస్తున్నారు. అలా చేయడం వల్ల రోగాలు దరి చేరవని పేర్కొంటారు. వివాహమైన యువతులు ఇలా దీపాలు వెలిగించడం వల్ల వారి కుటుంబానికి మంగళకరమని విశ్వసిస్తారు. కార్తీక పౌర్ణమి రోజు శివాలయాల్లో జ్వాలాతోరణం వెలిగిస్తారు. ఈ తోరణం కింద నుంచి వెళ్లడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తులు నమ్ముతారు. పాల సముద్రంలో పుట్టిన విషాన్ని పరమేశ్వరుడు మింగిన తర్వాత వేడిని తట్టుకోలేక పోతాడు. ఆ వేడిని తగ్గించమంటూ అగ్ని దేవుడిని పార్వతీ దేవి వేడుకుంటుంది. దాంతో తన సహజ స్వభావాన్ని అగ్ని కొంత మేర తగ్గిస్తాడు. అందుకు అగ్నికి పార్వతి దేవి కృతజ్ఞతలు తెలుపుతుంది. అందులో భాగంగా కార్తీక పౌర్ణమి రోజు పార్వతి దేవి జ్వాలా తోరణం కడుతుంది. ఆ తోరణం కింద నుంచి భార్యాభర్తలిద్దరు వెళ్లారు.నాటి నుంచి కార్తీక పౌర్ణమి రోజు.. శివాలయాల్లో జ్వాలాతోరణాలు ఏర్పాటు చేయడం అనవాయితీగా మారింది. ఈ రోజు శివాలయాల్లో జ్వాలాతోరణం చూసిన వారికి మరో జన్మ ఉండదని భక్తులు విశ్వసిస్తారు. జ్వాలా తోరణం కాల్చిన తర్వాత మిగిలిన బూడిదను నుదుటిన పెట్టుకుంటే భూత, ప్రేత, పిశాచాల పీడ ఉండదని చెబుతారు. పౌర్ణమి రోజు చంద్రుడు నిండుగా కాంతివంతంగా కనిపిస్తాడు. ఇక ఈ కార్తీక పౌర్ణమి రోజు చంద్రుడి కిరణాలు శరీరం మీద పడితే నరాలు, కళ్లకు సంబంధించిన సమస్యలు దూరమవుతాయని పెద్దలు చెబుతారు. ఏడాదిలో మిగిలిన పౌర్ణమిల కంటే.. చంద్రుడు మరింత కాంతివంతంగా ఉంటాడు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఐదు నిమిషాల పాటు చంద్రుడి కాంతి శరీరంపై పడేలా భక్తులు చూసుకోవాలని పండితులు సూచిస్తున్నారు.


# హిందూపురంలో వందేభారత్ స్టాప్

**వెల్లడించిన ఎంపి బికె పార్థసారథి**



**హిందూపురం, నవంబర్4(నినాదం):** వందే భారత్ రైలు పది రోజుల్లోపు హిందూపురంలో ఆగుతుందని ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. హిందూపురానికి వచ్చిన ఆయన విలేకరలుతో మాట్లాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తాను రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్నతో మాట్లాడామని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ రైలును ఆపేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. బళ్లారి నుంచి మడకశిర మీదుగా రైల్వే ట్రాక్ పనులు వేగంగా సాగుతాయని అన్నారు. చాకర్లపల్లి రైల్వే గేటువద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దీనికి రూ.29 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఏడాదిలోపే పనులు పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, రూ.92 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, పట్టణాధ్యక్షులు వెంకటేశ్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయగరంలో స్వల్ప ప్రకంపనలు



**విజయనగరం, నవంబర్4(నినాదం):** విజయనగరం పట్టణ, మండల పరిధిలో మంగళవారం వేకువజామున 4 గంటల 19 నిమిషాల సమయంలో భూమి కొన్ని సెకండ్ల పాటు కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విజయనగరం పట్టణ ప్రాంతం ఆర్ఎంబి జంక్షన్ , కేవీల్ పురం, టౌన్ లో మరికొన్ని ప్రాంతాల్లోను, విజయనగరం మండల పరిధిలో ముదుదాం, అంబటి వలస , చెల్లూరు మరికొన్ని గ్రామాల్లో కూడా భూమి కనిపించినట్లు ప్రజలు తెలిపిన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్!

సంపాదకీయం

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ□`వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్దాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణు వ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

# ఇండియాలో పబ్లిక్ శానిటేషన్_ వర్తమానస్థితి



:మంచి తాగు నీటితోపాటు ప్రజల ఆరోగ్యాన్ని నిర్ణయించే మరో సామాజిక అంశం పారిశుధ్యం (సానిటేషన్) గృహ అవసరాలకు ప్రజలు వినియోగించే వాటర్, మానవ వ్యర్థాలు లాంటి వ్యర్థ పదార్థాలు, వంటకు వినియోగించే మిగిలిన వ్యర్థ పదార్థాలు, తిని మిగిలిన ఆహార పదార్థాలు ఏ విధంగా బయటకు వదిలి వేయబడతాయో వాటిని శుద్ధికరించి ఇతర అవసరాలకు పునరు ఉపయోగించే ప్రక్రియని(శానిటేషన్) పారిశుద్ధ్యమంటారు. తగిన పారిశుద్ధ్యం లేకుంటే వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. మురికి కాలువలను సక్రమంగా నిర్మించకపోవడం వాటిని సక్రమంగా నిర్వహణ చేయకపోవడం వరద నీటికి సరిపడే కాలువలను నిర్మించకపోవడం పూడికలను సకాలంలో తీయకపోవడం మొదలైన కారణాలవల్ల పారిశుభ్యం కుంటుపడుతుంది. ప్రపంచ బహిరంగ మలవిసర్జన చేసే 2.5 బిలియన్ల ప్రజలల్లో 665 మిలియన్ ప్రజలు భారతదేశంలో ఉండడం భారతదేశానికి తలవంపులు గా భావించాలి. కొన్ని ప్రాంతాలలో తాగునీటి కుళాయిలు మురికి కాలువల పక్కన నిర్మించబడి తాగునీరు కలుషితమవుతుంది. భారతదేశంలో 88 శాతం కలరా మరణాలు సురక్షితం లేని తాగునీటినీ సేవించడం వల్ల అల్ప పారిశుధ్యం వల్ల ఏర్పడుతున్నాయి. భారతదేశంలో కేవలం 27% మురుగునీరు మాత్రమే శుభ్రపరచడం జరుగుతుంది. మిగిలిన వాటిని నదులకి కాలువలకి సముద్రంలోకి పంపించడం జరుగుతుంది. అందువల్ల ఉపరితల నీటితో పాటు భూగర్భ నీరు కూడా కలుషితమవుతుంది. భారతదేశంలోని గంగా యమునా వంటి పుణ్య నదులు ఈ విధంగానే కలుషితమయ్యాయి. యమునా నదిలోని బ్యాక్టీరియా సురక్షితస్థాయి కంటే పదివేల రెట్లు ఎక్కువగా ఉందని ఒక అధ్యయనంలో తేలింది.

ఇండియాలో శానిటేషన్: ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐక్యరాజ్యసమితి ఉమ్మడిగా 2000 సంవత్సరంలో విడుదల చేసిన ప్రపంచ నీటి సరఫరా పారిశుద్ధ్యం మదింపు నివేదికలో శానిటేషన్ అనే పదం నిర్వహించారు. ఈ నిర్వచనం ప్రకారం భూగర్భ సెప్టిక్ ట్యాంకు లేదా సెప్టిక్ వ్యవస్థకు అనుసంధానం చేయబడిన మరుగుదొడ్లు, సాధారణ నీటి లేదా నీటిని విడుదల చేసే ఫ్లష్‌ఔట్స్ స్థానిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించబడిన మరుగుదొడ్లు పారిశుధ్యం పరిధిలోకి వస్తాయి. జాతీయ నమూనా సర్వే సంస్థ (ఎన్ఎస్ఎస్ ఓ) 2012లో చేపట్టిన సర్వేలో పారిశుద్ధ్యనికి సంబంధించి పలు ఆసక్తికరమైన ఫలితాలను తెలిసాయి. 2008_ 2009వ సంవత్సరం భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని వారు ప్రతి 1,000 మందిలో 650 మంది ఉన్నారు. భారతదేశ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలు 2008 _2009 మరియు_ 2012 సంవత్సరాల మధ్య చేసిన కృషి ఫలితంగా ప్రతి 1000 మంది గృహస్థులలో మరుగుదొడ్లు లేని వారి సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో 652 నుంచి 594 వరకు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 1,000 మంది గృహస్తుల్లో 113 మంది నుండి 88 కి శాతానికి తగ్గింది. అంటే స్వాతంత్రం వచ్చి 65 సంవత్సరాల అయినా భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని వారు ఇప్పటికీ 60% మీద ఉన్నారు. అలాగే టాయిలెట్స్ లేని వారు భారత దేశ పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ 9.0% మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్స్ లేని వారు ఎక్కువగా ఉత్తరాది రాష్ట్రాల్లో కేంద్రీకృతమై ఉన్నారు. ఎన్ఎస్ఎస్ ఓ అంచనాల ప్రకారం 2012 వ సంవత్సరం వీరి సంఖ్య జార్ఖండ్లో 90.5%, ఒడిస్సాలో 81.3%, చత్తీస్గఢ్లో 76% ,ఉత్తరప్రదేశ్లో 75.3%, రాజస్థాన్లో 73%, బీహార్లో 72%, ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 54.3%, జాతీయ సగటు 59.4% కంటేను దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటకలో 70%, తమిళనాడులో 66%, ఉన్నాయి. దక్షిణాదిలో మిక్కిలి మెరుగైన స్థితిలో ఉన్న రాష్ట్రం కేరళ 2.8 శాతం మాత్రమే.

శానిటేషన్ పై ప్రభుత్వ పథకాలు: పారిశుద్ధ్యం పై అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం 1999వ సంవత్సరం సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం ( టోటల్ శానిటేషన్ క్యాంపెయిన్) గా చేపట్టింది. ప్రజల అవసరాల దృష్ట్యా సమాజం ద్వారా చేపట్టబడిన ఈ పథకం పూర్తిగా సమాచార విద్య ప్రసారం పై ఆధారపడి ఉంది. ఈ పథక అమలు ఫలితంగా 2001వ సంవత్సరంలో 22 శాతానికి విస్తృతమయింది. తత్ఫలితంగా 28 వేల పంచాయతీరాజ్ సంస్థలలోని ప్రవేశాలలో బహిరంగ మలమూత్ర రహిత (ఓపెన్ డిఫిషన్ ఫ్రీ. ఓడిఎఫ్) ప్రదేశాలుగా నిర్ధారణ చేయబడ్డాయి. 2008వ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పిల్లల విద్యార్థి తాగునీరు పారిశుధ్యం పై చేపట్టిన ఉమ్మడి పథకం ప్రకారం 2008వ సంవత్సరంలో భారత దేశంలో 63.8 కోట్ల ప్రజలు ఉన్నారు. ప్రపంచంలో ఇంకా బహిరంగ మల వ్యర్థాలను స్థాపనం చేసేవారిలో 58 శాతం భారత దేశంలో ఉన్నారని ఈ నివేదిక తెలియజేసింది. ఈ సంస్థల అంచనాల ప్రకారం భారతదేశంలో 57% మేరకు సంపూర్ణ శానిటేషన్ సాధించినప్పటికీ కేవలం 30.7% మాత్రమే వాస్తవంగా వాటిని వినియోగించడం జరుగుతుందని ఈ సంస్థలు పేర్కొన్నాయి. ఇటీవల ప్రపంచ బ్యాంకు చేపట్టిన అధ్యయనం ప్రకారం సంపూర్ణ శానిటేషన్ సాధించిన నిర్మల్ గ్రామపంచాయతీ గ్రామాల్లో కేవలం 67% మాత్రమే టాయిలెట్స్ ని వినియోగిస్తున్నారు. ఇతర గ్రామాల్లో 46% టాయిలెట్స్ మాత్రమే వినియోగిస్తున్నారు. మొత్తంగా 162 నిర్మల్ గ్రామసంచాయతీలో ఆరు పంచాయతీలు మాత్రమే నిర్మల్ హోదాను దక్కించుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం నీటి పారిశుధ్య మంత్రిత్వ శాఖకు మీడియా స్టడీస్ సెంటర్ 2010 సంవత్సరంలో చేపట్టిన అధ్యయనం ప్రకారం టాయిలెట్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం పూర్తికాని టాయిలెట్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే అల్ప ప్రోత్సాహకాలు మొదలైనవి పారిశుద్ధ్య అంతరాలుగా పేర్కొనవచ్చు.

సులబ్ ఇంటర్నేషనల్: సులబ్ ఇంటర్నేషనల్ అనేది సామాజిక సేవా సంస్థ. ఇది మానవ హక్కులు పరిశుభ్రత, పర్యావరణం, శానిటేషన్ తదితర సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించే ఒక స్వచ్ఛంద సంస్థ. 1970 సంవత్సరంలో బిందెశ్వర పాఠక్ ఈ సులభ ఇంటర్నేషనల్ స్థాపించాడు. 1974లో ఈ సులభ ఇంటర్నేషనల్ సేవలు వాడుకలోకి వచ్చాయి. పబ్లిక్ సానిటేషన్ సిస్టం మొట్టమొదటి సారిగా పే అండ్ యూజ్ సిస్టం ద్వారా బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో ప్రారంభమైన ఈ సేవలు భారతదేశంలోని అన్ని పట్టణాలకు విస్తరించాయి. శానిటేషన్ సిస్టంలో ఒక విప్లవాత్మకమైన మార్పును ఈ సులబ్ ఇంటర్నేషనల్ సాధించింది. 2000 నాటికి సులబ్ కాంప్లెక్స్ 25 రాష్ట్రాల్లో 35 జిల్లాలకు విస్తరించాయి. స్కావెంజింగ్ లేని 2 ఫీట్ ఫోర్ ప్లస్ టాయిలెట్ సురక్షితమైన పరిశుభ్రమైన సాంకేతికతకు ఇవి పేరెన్నిక గన్నవి.ఈ విధంగా భారత దేశంలో శానిటేషన్ నిర్వహణకు భారత ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు, సులబ్ ఇంటర్నేషనల్ లాంటి స్వచ్ఛంద సంస్థలు, ముఖ్యంగా తెలంగాణ లాంటి రాష్ట్రాలు శానిటేషన్ నిర్వహణలో మందు వరుసలో ఉన్నాయనడంలో సందేహం లేదు.

పందిరి శ్రీనివాసులు
ఎంఏ ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే (జర్నలిజం)
పిజిడిసిజే (జర్నలిజం),
ఉస్మానియా యూనివర్సిటీ



# పోడుదారులకు పొలిటికల్ సపోర్ట్..?



కేసుల నమోదుకు ఆఫీసర్ల వెనుకడుగు

అంతరించిపోతున్న అడవులు

**మహాదేవపూర్ నవంబర్ 4, (నినాదం):** పోడుదారులకు పొలిటికల్ సపోర్ట్ ఉండడంతో అడవులు అంతరించిపోతున్నాయి. ఫారెస్ట్ అధికారులు పొలిటికల్ ఎంటర్ కావడంతో కేసులు నమోదుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో పోడుదారుల ఆగడాలకు అంతులేకుండా పోయింది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలో అడవిని నరుకుతూ వేల ఎకరాల్లో పోడు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పోడుదారులకు రాజకీయ అండ ఉందనే అధికారులు కేసులు నమోదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారని మండలంలో చర్చ కొనసాగుతోంది. వంట చెరుకు కోసం అడవికి వెళ్లి ఎండిన పుల్లలు తెచ్చుకున్న వారిపై ప్రతాపం చూపించే అటవీశాఖ అధికారులు వేల ఎకరాల్లో అడవిని నరుకుతూ పోడు వ్యవసాయం చేస్తున్న పట్టించుకోకపోవడం ఆధారాలు ఉన్న కేసులు నమోదు చేయడానికి వెనుకంజ వేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు అటవీశాఖ అధికారులు వస్తున్నారంటే భయపడే స్మగ్లర్లు, పోడు చేసే వ్యక్తులు ప్రస్తుతం వారిని బెదిరించే స్థాయికి ఎదిగారని ఏ సమయంలో ఏ రూపకంగా వారు దాడి చేస్తారని భయం భయంగా అటవీశాఖ అధికారులు విధులు నిర్వహిస్తుండటం గమనార్హం.

ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో పోడు

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి నుండి పంకెన వెళ్లే ప్రధాన రహదారి కి కూత వేటు దూరంలో లెంకలగడ్డ వద్ద సుమారు 40 నుండి 50 ఎకరాల అడవిని నరికి పోడు చేసినా అటవీ శాఖ అధికారులు ఇప్పటివరకు ఆధారాలున్న పోడు చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయకపోవడం వారిని అరెస్టు చేయకపోవడం గమనార్హం.

పోడుదారులకు రాజకీయ అండ

మండలంలో పోడు చేస్తున్న వ్యక్తులకు అధికార పార్టీ రాజకీయ అండదండలు ఉన్నాయని అందుకే అటవీశాఖ అధికారులు వారిపై కేసులు నమోదు చేయకుండా పోడు చేసిన వాహనాలను సీజ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వంట చెరుకు వారిపై ప్రతాపం

ఇంట్లో వంట చెరుకు కోసం ఎండిన పుల్లలు తెచ్చుకునే వారిపై అటవీశాఖ అధికారులు ప్రతాపం చూపించి అందిన కాడికి దండుకోవడం లేదంటే వారికి ఫైన్ వేయడం వంటి చర్యలు చేయడం తప్పితే వేల ఎకరాల్లో అడవిని నరుకుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండటం పట్ల ఆ శాఖ తీరుపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలో వంట చెరుకు కోసం అడవికి వెళ్ళిన మహాదేవపూర్ నివాసికి ఓ బీట్ ఆఫీసర్ లంచంగా 5 వేలు తీసుకొని విషయం బయటకి పొక్కడంతో జరిమానా రూపంలో రసీదు చింపటం లాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి.

క్రింది స్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారుల ఒత్తిడి

అటవీ శాఖలో ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బందిపై ఒత్తిడి చేయడం తప్పితే వారికి రక్షణగా నిలిచే కార్యక్రమాలు మాత్రం చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి పోడు పై ఉన్నతాధికారుల ఒత్తిడి వల్లే పలిమెల సెక్షన్ అధికారి మృతి చెందాడని బహిరంగంగా చేర్చకొను సాగుతుంది. ఉన్నతాధికారులు క్రింది సాయి సిబ్బందికి రక్షణ కల్పిస్తే పోడు తగ్గుతుందనే వాదనలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడవిని నరికే వారిపై కేసులు నమోదు చేసి కఠిన

# నిబంధనలు తూచ్ !



## తగ్గేదే లే అన్నట్టు ఫ్లోర్ మీద ఫ్లోర్ నిర్మాణం.. బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ నిబంధనలకు పాతర..? ప్రధాన రహదారికి పక్కనే కడుతున్నా అధికారుల చర్యలు శూన్యం.. భద్రాచలం ఘటన మరొకటి జరిగితే గానీ స్పందించరా..!?

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్4(నినాదం)**

చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ వ్యాపార కేంద్రంగా మంచి డిమాండ్ పెరగడంతో అక్రమ నిర్మాణాలకు నెలవుగా మారింది. ఏజెన్సీ చట్టాలు అమలులో ఉన్నా.. నిబంధనలు పాటించకున్నా.. అధికారుల చేతులు తడిపితే చట్టాలను కూడా చుట్టాలు చేసి "మీరు కట్టుకోండి.. మేం చూడం" అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు తగ్గేదే లే అన్నట్టుగా బఫర్ జోన్లు, ఎఫ్.టి.ఎల్ నిబంధనలు తుంగలో తొక్కి దర్జాగా ఫ్లోర్ మీద ఫ్లోర్ కడుతున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. అనుమతి లేని నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా.. అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైసలు ఉంటే ఏదైనా చేయోచ్చన్న భావన కల్పిస్తూ.. మేం చూసుకుంటాం.. మీరు కట్టుకోండి అన్న భరోసా అధికారులు ఇస్తున్నారా..? అన్న విమర్శలు సైతం వినిపిస్తున్నాయి.

**ఫ్లోర్ మీద ఫ్లోర్.. మనల్ని ఆపేదెవ్వరు..!!**

దినదినాభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అధికారుల అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేస్తున్నా కానీ ఎవరూ కూడా పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ వ్యాపార కేంద్రంగా బాగా డిమాండ్ పెరిగింది. దీంతో ప్రముఖ షాపింగ్ మాల్స్ వచ్చి చేరాయి. అవి ఏర్పాటు చేసిన భవనాలు సైతం అనుమతులు లేవన్న ఆరోపణలు లేకపోలేదు. ఆ నిర్మాణాలు కూడా బఫర్ జోన్ లోనే చేశారన్న అపవాదు ఉంది. ప్రస్తుతం షాపింగ్ మాల్స్ వెనుక భాగంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణం ప్రధాన రహదారికి పక్కనే దర్జాగా చేస్తున్నా కానీ సదరు అధికారులకు కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు తెలిసినా కానీ ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు పలు వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలకు పాతర.. బఫర్ జోన్ లో నిర్మాణం... ??**

విద్యానగర్ కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ఉన్న ప్రాంతం అంతా బఫర్ జోన్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అది సరిపోదన్నట్లు ఇప్పుడు ఆ షాపింగ్ మాల్స్ వెనుక ఏకంగా బహుళ అంతస్తు నిర్మాణం జరుగుతోంది. నీటి వనరులను కాలుష్యం నుంచి రక్షించడానికి, నేల కోతను నిరోధించడానికి పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్న లక్ష్యంతో బఫర్ జోన్లు, ఎఫ్.టి.ఎల్ లెవల్ భాగంలో నిర్మాణాలకు గానీ, ఎలాంటి పనులు చేయడానికి వీలు లేదు. కానీ విద్యానగర్ కాలనీలో చెరువు తూములను, కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో చిన్నపాటి వర్షానికి నీరు వెళ్లే మార్గం లేక ప్రధాన రహదారిపైకి భారీ వరద నీరు చేరుతోంది. ఫలితంగా వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీన్ని అరికట్టాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం.. ఎలాంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేపడుతున్నా కన్నెత్తి కూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైసలే పరమావధిగా.. జేబులు నింపుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ.. ప్రజల పాట్లను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**మరో భద్రాచలం ఘటన జరిగితే కానీ స్పందించరా..!!**

ఏడు నెలల కిందట భద్రాచలం పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన ఆరు అంతస్తుల బహుళ భవనం పని జరుగుతుండగానే ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోగా, ఈ ఘటన యావత్ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఇలాంటి ఘటన కొత్తగూడెంలో జరిగితే కానీ అధికారులు స్పందించరా అన్న వాదనలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేని నిర్మాణాలు, అది కూడా బఫర్ జోన్ లో బహుళ అంతస్తుల భవనాలు కట్టడం మూలంగా నేల సాంద్రత, పటుత్వం తక్కువగా ఉండడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడి నిర్మాణాలపై అధికారుల పట్టించుకోకపోవడంతో అక్రమ నిర్మాణదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్లోర్ మీద ఫ్లోర్లు నిర్మాణాలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారా..!? లేదా అన్నది చూడాలి మరి..!!

# మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత

## ఈ ఆహారాలతో ఎంతో ఫలితం

అవని

పీసీవోఎస్ ఉన్న మహిళలు ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి.. ఎంతో ఫలితం ఉంటుంది.. ప్రస్తుతం చాలా మంది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతోంది. హార్మోన్ల సమస్యలను చాలా మంది మహిళలు ఎదుర్కొంటున్నారు. దీని వల్ల నెలసరి సరిగ్గా రాకపోవడం, థైరాయిడ్, సంతాన లోపం వంటి సమస్యలు వస్తున్నాయి. ప్రస్తుతం చాలా మంది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతోంది. హార్మోన్ల సమస్యలను చాలా మంది మహిళలు ఎదుర్కొంటున్నారు. దీని వల్ల నెలసరి సరిగ్గా రాకపోవడం, థైరాయిడ్, సంతాన లోపం వంటి సమస్యలు వస్తున్నాయి. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడితే అది దీర్ఘకాలంలో పాలీసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్ (పీసీవోఎస్) అనే సమస్యకు దారి తీస్తుంది. దీన్నే పీసీవోడీ అని కూడా వ్యవహరిస్తారు. ఈ వ్యాధి వచ్చిన మహిళలో రుతు క్రమం సరిగ్గా ఉండదు. రుతుక్రమం అయినప్పుడు అధిక రక్తస్రావం అవుతుంది. శరీరంపై అవాంఛిత రోమాలు వస్తాయి. మొటిమలు ఎక్కువగా వస్తుంటాయి. నెలసరి సరిగ్గా ఉండని కారణంగా సంతానం కలగడం ఆలస్యం అవుతుంది. లేదా సంతాన లోపం ఏర్పడుతుంది. అయితే పీసీవోఎస్ సమస్య ఉన్న మహిళలు డాక్టర్లచే చికిత్స తీసుకోవాలి. క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకుంటే ఎంతో ఫలితం ఉంటుంది.




### పాలు, పాల ఉత్పత్తులు, మాంసం మానేయాలి..

పీసీవోఎస్ ఉన్న మహిళలు పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, చేపలు, రొయ్యలు, కోడిగుడ్లు వంటి ఆహారాలను మానేయాలి. వెజిటేరియన్ ఆహారాలనే అధికంగా తీసుకోవాలి. ఈ సమస్య మహిళలు రోజూ క్యారెట్, బీట్ రూట్, పాలకూరను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ మూడింటినీ కలిపి జ్యూస్‌లా చేసి రోజూ ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. ఉదయం లేదా రాత్రి ఏ సమయంలో తాగినా సరే ఉపయోగం ఉంటుంది. ఈ జ్యూస్ వల్ల హార్మోన్ల సమస్యలు తొలగిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. గర్భాశయానికి జరిగే నష్టం నివారించబడుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. మెంతులు, వాము, పప్పు దినుసులు, సూప్‌లను ఎక్కువగా తీసుకోవాలి. మెంతులను రోజూ నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. వాము నీళ్లను తాగవచ్చు. కందిపప్పు, పెసలు వంటి వాటిని తరచూ తినాలి. ఈ విధంగా చేస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

### విత్తనాలు..

పీసీవోఎస్ ఉన్నవారు చియా విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి తింటుండాలి. లేదా అవిసె గింజలను గుప్పెడు తీసుకుని పెనంపై వేయించి తినవచ్చు. గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, నువ్వులు కూడా అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని నీటిలో నానబెట్టి లేదా పెనంపై వేయించి తినవచ్చు. ఈ విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. అలాగే శక్తి లభించేలా చేస్తాయి. అదేవిధంగా జీలకర్ర నీళ్లను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. సోంపు గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవచ్చు. దీని వల్ల హార్మోన్ల సమస్యలు తగ్గడమే కాదు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. ధనియాల నీళ్లను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. యాలకుల పొడిని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. హార్మోన్ల సమస్యలను తగ్గించడంలో ఇవి కూడా అద్భుతంగా పనిచేస్తాయి.

### పండ్లు..

మహిళలు రోజూ దానిమ్మ పండ్లు, నల్ల ద్రాక్షలను తినడం వల్ల మేలు జరుగుతుంది. వీటి వల్ల రక్త శుద్ధి అవుతుంది. గర్భాశయానికి పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దెబ్బ తిన్న కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. దీని వల్ల కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. పీసీవోఎస్ నుంచి త్వరగా బయట పడవచ్చు. ఈ సమస్య ఉన్న మహిళలు ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నా కూడా హార్మోన్ల సమస్యలు వస్తాయి. వాటిని తగ్గించేందుకు గాను యోగా, ధ్యానం వంటివి చేయాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేస్తున్నా ఉపయోగం ఉంటుంది. శ్వాస వ్యాయామాలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే ఉష్ట్రాసనం, నౌకాసనం, బద్ధ కోణాసనం వంటి ఆసనాలను వేస్తున్నా కూడా మహిళలు హార్మోన్ల సమస్యలను తగ్గించుకోవచ్చు. పీసీవోఎస్ నుంచి బయట పడతారు. ఆరోగ్యంగా ఉంటారు.



## స్ట్రాబెర్రీలు వల్ల అదుపులో

# చక్కెర స్థాయిలు

స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజూ స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. స్ట్రాబెర్రీలలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు ఉన్న వృద్ధులకు స్ట్రాబెర్రీలు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. స్ట్రాబెర్రీలలో పొటాషియం అధికంగా ఉంటుందని, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. స్ట్రాబెరీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగనివ్వకుండా చేస్తాయి. అంతేకాదు, ఇది గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. రోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకానికి చికిత్స చేస్తుంది . స్ట్రాబెరీలో విటమిన్ సి ఉంటుంది. ఇది సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. స్ట్రాబెరీలో ఉండే విటమిన్ సి, ఎలెజిక్ యాసిడ్ కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం సన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉండే ఈ పండు వృద్ధాప్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల ముడతలు అదుపులో ఉండి, యవ్వన చర్మాన్ని ఎక్కువ కాలం కాపాడుతుంది.

# ముల్లంగితో మర్చిపోలేని లాభాలు



ముల్లంగి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ దీని రుచి కారణంగా చాలా మంది ముట్టుకోవడానికి ఇష్టపడరు. అయితే ఇందులోని పోషకాలు శీతాకాలంలో ఆరోగ్యానికి మరింత మేలు చేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అందుకే వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు. ముల్లంగి తినడం ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో సహాయపడుతుంది. ముల్లంగి రుచి కాస్త వెగటుగా ఉండే మాట నిజమే. అయితేనేం.. ఇందులో పొటాషియం, పీచు, జింక్, భాస్వరం, మెగ్నీషియం, కాపర్, క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, ఎ, బి6, సి, ఇ, కె విటమిన్లు విస్తారంగా ఉన్నాయి. ముల్లంగితో వివిధ వంటకాలను తయారు చేసుకుని ఆహారంలో చేర్చుకోవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో ముల్లంగి తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. ఇంత మంచి పోషకాహారం కనుకనే దీనిని ఆహారంలో చేర్చుకోవాలి. ముల్లంగిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. సాధ్యమైనప్పుడల్లా ఆహారంలో ముల్లంగిని చేర్చుకోవాలి. ముల్లంగిలో విటమిన్ సి కూడా ఉంటుంది. ముల్లంగిలో పలు రకాల యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. కూర, చారు, పచ్చడి, సలాడ్.. ఇలా ముల్లంగితో ఏదైనా చేసుకోవచ్చు. ముల్లంగితో కంటిచూపు మెరుగవుతుంది. ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. ఇది గుండెను కవచంలా కాపాడుతుంది.





## హిందుజా చైర్మన్ గోపీచంద్ పి హిందుజా కన్నుమూత



హిందుజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ పి హిందుజా కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 85 ఏండ్లు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన లండన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హిందుజా బ్రదర్స్ మొత్తం నలుగురు. అందులో గోపీచంద్ పి హిందుజా రెండోవాడు. పెద్దవాడైన ఎస్‌పీ హిందుజా 2023 మేలో కన్నుమూసిన విషయం తెలిసిందే. గోపీచంద్ హిందుజా మృతికి ఆయన సోదరులు ప్రకాశ్ హిందుజా, అశోక్ హిందుజా సంతాపం వ్యక్తం చేశారు. గోపీచంద్ హిందుజా 1950లో కుటుంబ వ్యాపారంలో అడుగుపెట్టారు. కంపెనీని ఇండో-మిడిల్ ఈస్ట్ ట్రేడింగ్ ఆపరేషన్ నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేశారు. గోపీచంద్ పి హిందుజాకి బిజినెస్ సర్కిల్‌లో 'జీపీ'గా గుర్తింపు ఉంది. హిందుజా గ్రూప్ అనేక రంగాల్లో విస్తరించి ఉంది. ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్, పవర్, మీడియా, వినోదం వంటి 11 రంగాల్లో వ్యాపారాలను కలిగి ఉంది. అందులో అశోక్ లేలాండ్, ఇండస్ ఇండ్ బ్యాంక్ ప్రసిద్ధి చెందాయి.

## భారత్‌లోని కుబేరుల సంపద 23 ఏళ్లలో 62% వృద్ధి: జీ20 నివేదిక




భారత్‌లో అత్యంత ధనవంతులైన ఒక శాతం కుబేరుల సంపద 23 ఏళ్లలో 62 శాతం పెరిగింది. జీ20 నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు అత్యయిక పరిస్థితికి చేరాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ నివేదిక తయారీకి నోబెల్ గ్రహీత జోసఫ్ స్టిగ్లిట్జ్ నేతృత్వం వహించారు. 2000 నుంచి 2023 మధ్యకాలంలో యావత్ ప్రపంచం సృష్టించిన సంపదలో 41 శాతం అగ్రశ్రేణి, ఒక శాతం కుబేరుల వద్దే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. దిగువస్థాయిలో ఉన్న 50 శాతం మంది ఒక శాతం సంపదను పొందారని పేర్కొంది. ఈ అసమానతలను అత్యయిక పరిస్థితిగా అధ్యయనంలో పాల్గొన్న ఆర్థిక నిపుణులు అభివర్ణించారు. చైనా, భారత్ వంటి దేశాలు అభివృద్ధి మార్గంలో ఉండటం వల్ల ఆ దేశాల మధ్య అంతరాలు కాస్త తక్కువగా ఉన్నాయని, కానీ చాలా దేశాల్లో అసమానతలు పెరిగాయని వెల్లడించారు. ఈ అసమానతలను విస్మరించడం వల్ల కలిగే నష్టాలను నివేదికలో ఎత్తిచూపింది. తీవ్ర అసమానతలను ఎదుర్కొంటున్న దేశాలు ప్రజాస్వామ్య తిరోగమాన్ని చూసే అవకాశం ఏడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. 2.3 బిలియన్ల ప్రజలకు ఆహార భద్రత లేదని, వైద్య ఖర్చులు వంటివాటితో 1.3 బిలియన్ల ప్రజలు దారిద్ర్యంలోకి జారిపోయారని పేర్కొంది. కొందరి చేతుల్లోనే సంపద కేంద్రీకృతం కావడం సామాజికంగా జరుగుతోన్న అన్యాయం మాత్రమే కాదని, అది అస్థిరతకు దారితీస్తుందని హెచ్చరించింది. ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు విధానపరమైన చర్యలు అవసరం అని స్పష్టంచేసింది.

# నష్టాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 519 పాయింట్లు డౌన్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. టెలికాం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. ప్రపంచ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాల మధ్య సూచీలు లాభాల్లో ప్రారంభమయ్యాయి. లాభాలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,000.64 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 84,068.01 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. 83,412.77 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. చివరకు 519.34 పాయింట్లు పతనమై.. 83,459.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 165.70 పాయింట్లు పడిపోయి 25,597.65 వద్ద ముగిసింది.

బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం పడిపోయాయి. గురునానక్ జయంతి సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లు మూతపడనున్నాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో పవర్ గ్రిడ్ కార్ప్, కోల్ ఇండియా, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, బజాజ్ ఆటో, ఎటర్నల్ ఉన్నాయి. టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎంఅండ్‌ఎం లాభపడ్డాయి. కన్స్యూమర్ డ్యూరబుల్, టెలికాం మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ఐటీ, ఆటో, ఎఫ్‌ఎంసీజీ, మెటల్, పవర్, రియాలిటీ, పీఎస్‌యూ సూచీలు 0.5శాతం నుంచి ఒకశాతం వరకు తగ్గాయి. క్యూ2 ఆదాయంతో భారతీ ఎయిర్‌టెల్ 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకుంది. అలాగే, టైటాన్ కంపెనీ షేర్లు 2శాతం పెరిగాయి.




క్యూ2 ఫలితాలు బలహీనంగా ఉండడంతో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఇండియా షేర్ ధర దాదాపుగా 3శాతం తగ్గింది. గత నెలలో అమ్మకాలు పడిపోవడంతో హీరో మోటోకార్ప్ షేర్ ధర 4శాతం తగ్గింది. ఇజ్రాయెల్‌కు చెందిన టెక్నాలజీ సంస్థతో యూఎస్‌డీ 150 మిలియన్ల టెక్నాలజీ యాజమాన్య బదిలీ ఒప్పందంపై సంతకం చేయడంతో బ్లూ క్లౌడ్ షేర్లు 10శాతం పెరిగాయి. క్యూ2లో నష్టాలతో స్నోమాన్ లాజిస్టిక్స్ షేర్లు 5శాతం పడిపోయాయి. సిటీ యూనియన్ బ్యాంక్, ఎంఆర్‌పీఎల్, అసహి ఇండియా, ఢిల్లీవరీ, టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, బీపీసీఎల్, ఓవోసీ, లారస్ ల్యాబ్స్, సీబీఐతో సహా 140 స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.




# అదరగొట్టిన ఎస్‌బీఐ..

### లాభం రూ.20,160 కోట్లు

ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్రైమాసిక ఫలితాల్లో రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.20,160 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో ఈ మొత్తం రూ.18,331 కోట్లుగా ఉంది. ఏడాదిలో 10 శాతం వృద్ధి నమోదైంది. సమీక్షా త్రైమాసికానికి ఎస్‌బీఐ మొత్తం ఆదాయం రూ.1,29,141 కోట్ల నుంచి రూ.1,34,979 కోట్లకు పెరిగింది. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1,13,871 కోట్ల నుంచి రూ.1,19,654 కోట్లకు పెరిగింది. బ్యాంకుల ఆస్తుల నాణ్యత కూడా మెరుగైంది. సెప్టెంబర్ 30 నాటికి స్థూల నిరర్థక ఆస్తులు గతేడాదితో పోలిస్తే 2.13 శాతం నుంచి 1.73 శాతానికి తగ్గాయి. నికర మొండి బాకీలు 0.53 శాతం నుంచి 0.42 శాతానికి తగ్గుముఖం పట్టాయి. ఏకీకృత ప్రాతిపదికన ఎస్‌బీఐ గ్రూప్ 7 శాతం వృద్ధితో రూ.21,137 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో ఈ మొత్తం రూ.19,743 కోట్లుగా ఉంది. మొత్తం ఆదాయం కూడా రూ.1.63 లక్షల కోట్ల నుంచి రూ.1.75 లక్షల కోట్లకు పెరిగింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్ఈలో ఎస్‌బీఐ షేర్లు స్వల్పంగా లాభపడి రూ.957 వద్ద ట్రేడవుతున్నాయి.

# తపాలాశాఖ నుంచి కొత్త యాప్

### ఇక ఫోన్‌లోనే పోస్టల్ సేవలు..

పోస్టల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా తపాలా శాఖ కొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. తమ సేవలను మరింత వేగంగా, సౌకర్యవంతంగా అందించేందుకు కొత్త యాప్‌ను తెచ్చింది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందించే సేవలన్నీ స్మార్ట్‌ఫోన్ ద్వారానే వినియోగించుకునేలా 'డాక్ సేవ' పేరిట యాప్‌ను తాజాగా విడుదల చేసింది. ఈ మొబైల్ యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా సేవలు పొందొచ్చు. ఈ మేరకు 'ఇక పోస్టాఫీస్ మీ జేబులోనే' అంటూ పోస్టల్ డిపార్ట్‌మెంట్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టింది. తపాలా శాఖ అందించే యుటిలిటీలన్నీ ఈ యాప్‌లో అందుబాటులో ఉన్నాయని పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. పార్సిల్ ట్రాకింగ్, పోస్టేజ్ కాలిక్యులేషన్, కంప్లయింట్ రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ప్రీమియం పేమెంట్ వంటి సేవలను పొందొచ్చు. స్పీడ్‌పోస్ట్, మనీ ఆర్డర్ వివరాలను రియల్‌టైమ్‌లో ట్రాక్ చేసుకోవచ్చు. దేశీయ, అంతర్జాతీయ పార్శిల్ సేవలకు ఎంత ఛార్జీ అవుతుందో తక్షణమే లెక్కించొచ్చు. స్పీడ్‌పోస్ట్, రిజిస్టర్డ్ పోస్టు, పార్సిల్ బుకింగ్ సేవలను గంటల తరబడి లైన్లో నిలబడే అవసరం లేకుండా యాప్ ద్వారానే పూర్తిచేయవచ్చు. జీపీఎస్ సాయంతో సమీపం పోస్టాఫీసుల వివరాలు తెలుసుకోవచ్చు. కార్పొరేట్ కస్టమర్ల కోసం ప్రత్యేక విభాగం ఈ యాప్‌లో ఉంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం కూడా చాలా సులభం. గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్‌లో అని టైప్ చేసి.. అక్కడ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పేరుతో ఉన్న అధికారిక యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాప్‌ను ఓపెన్ చేసి మొబైల్ నంబర్ లేదా ఈ-మెయిల్ ఐడీతో రిజిస్టర్ అవ్వాలి. ఓటీపీ ద్వారా లాగిన్ అయ్యి సేవలను వినియోగించుకోవచ్చు. మరిన్ని వివరాలు, యూజర్ సపోర్ట్, పాలసీ అప్‌డేట్ల కోసం www.indiapost.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.



# యాత్రలకు పుణ్యక్షేత్రాల దర్శనాన్ని ఆర్టీసీని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్సీ డా.చిన్నమైల్ అంజిరెడ్డి**



**పటాన్ చెరు, నవంబర్4(నినాదం) :** తక్కువ ఖర్చుతో యాత్రికులు పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు ఆర్టీసీ కల్పించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి తెలిపారు. ఇవాళ రామచంద్ర పురంలోని ఆయన స్వగృహంలో ఆర్టీసీ హెచ్ సీయూ డిపో మేనేజర్ శ్రీనాథ్ గౌడ్, ఎండీ ఇసాక్, పటాన్ చెరు మేనేజర్ ఎండీ అక్బర్ తో పాటు పలువురు ఆర్టీసీ ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అందించే టూర్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రైవేట్ వాహనాలతో పోలిస్తే తక్కువ ఛార్జీతో సురక్షితంగా భక్తులు పుణ్యక్షేత్రాలను సందర్శించేలా ఆర్టీసీ చర్యలు తీసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. టూర్స్ ప్యాకేజీ ల మీద పెద్ద ఎత్తున్న ప్రచారం చేయాలన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం 'పుణ్యక్షేత్రాల దర్శనం' పేరిట ప్యాకేజీని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మొదలుపెట్టిందన్నారు. ప్రైవేట్ బస్సులు, టూర్ ఆపరేటర్లతో పోల్చితే ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శనం ప్యాకేజీ ధరలు తక్కువగా ఉంటుందన్నారు. ఆయన వెంట ఆయన సతీమణి సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ "సన్మాన్ ట్రినిటీ విల్లాస్" సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు సమస్యలపై విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సన్మాన్ ట్రినిటీ విల్లాస్ లో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎం.నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు**



**సిద్దిపేట(దుబ్బాక) నినాదం:** తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూ రైన చెక్కలను అనంతోజీ శ్రావణి కి 60,000 కొయ్యడి రాజలింగం గౌడ్ కి 60,000 నాగులపల్లి అఖిల 60,000 ముగ్గురి లబ్ధిదారులకు 1 లక్ష 80 వేల రూపాయల చెక్కలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ లు బెజ్జనబోయిన ప్రవీణ్,మిద్దె సంతోష్,మండల పార్టీ ఉపాధ్యక్షులు అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చరణ్,నాయకులు కలేపు నరేష్,కరుణాకర్, కలేపు రాజు,భాను చందర్,మధు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై వచ్చిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు

**గత శనివారం ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ల బదిలీ**





**అల్వాల్, నవంబర్ 4 (నినాదం) :** మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెం ట్లుగా పనిచేసిన నరేందర్ మరియు వినోద్ గతంలో గ్రూప్ 2 ఎగ్జామ్స్ లో ఉద్యోగ నియామకం వచ్చినందువలన నరేందర్ వరంగల్ కి బదిలీ అవ్వడం మరియు వినోద్ సెక్రటేరియట్ కు బదిలీ అయినట్టు సమాచారం ఇచ్చారు. వీరి స్థానంలో మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లైన సాయి తేజ మరియు ఎస్ సంపత్ సాండీ జోయి నియామకం అయినట్లు తెలియజేశారు. గతంలో సాయి తేజ రిజిస్ట్రేషన్ కార్యాలయం కూకట్పల్లిలో పనిచేసి నేడు మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయనికి డిప్యూటేషన్ పై రావడం అదే విధంగా ఎస్ సంపత్ సాండీ జోయి గతంలో షామీర్పేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేసి నేడు మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి డిప్యూటేషన్పై రావడం జరిగినదని తెలియజేశారు. అదేవిధంగా తమ విధులని సక్రమంగా, నిబద్ధతతో చేయటమే కాకుండా ప్రభుత్వానికి మరియు సబ్ రిజిస్ట్రార్కి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా తమావిధులు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## కమలం గుర్తుపై ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని

# అఖండ మెజారిటీతో గెలిపించాలి

**రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే రాబోయే ఉపఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం షేక్ పేట్ డివిజన్, అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్ కాలనీలలో బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, పేద ప్రజలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా కేటాయించింది లేదని అన్నారు. 6 అబద్ధాలు, 66 మోసాలుతో గద్దెనెక్కిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కొన్నిటిని కూడా సరిగా అమలు చేయలేక చేతులెత్తేసిన ఏకైక ప్రభుత్వమని అన్నారు. మహిళలకు పెళ్లికి రూ.లక్ష రూపాయిల డబ్బు, తులం బంగారం, నెలకు 2500 ఊసే ఎత్తడం లేదన్నారు. విద్యార్థులకు, యువతకు, 5 లక్షల విద్య భరోసా కార్డ్, ప్రతి విద్యార్థినీకి స్కూటీ, 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ తో రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు కానీ ఇంతవరకు ఎన్ని చేశారని నిలదీశారు. రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ లైన్ల గురించి పట్టించుకునే నాథుడే లేడని అధికారులు, అధికార పార్టీ నాయకులు 2 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నిద్రావస్థ నుండి ఇంకా బయటకి రాలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, రాఘవేంద్ర రావు, వసంత్ యాదవ్, వరలక్ష్మీ, పద్మ, నరేష్ ముదిరాజ్, శ్యామ్, మేరీ, దయాకర్, రాజేష్ గౌడ్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అతివలకు ఆర్థిక స్వావలంబన : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అతివలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తేనే వారి కుటుంబంతో పాటు సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్లను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డిలతో కలిసి 200 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశమని అన్నారు. మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియచేసారు. మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏజీఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాదుల్లా నగర్‌లో అనుమతులు లేకుండా షెడ్డులు

**అక్రమ నిర్మాణాలపై జెడ్సీకి ఫిర్యాదు**



**అల్వాల్, నవంబర్ 4( నినాదం) :** ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జెడ్ సి కి వినతి పత్రం అందజేసినట్లుగా మౌలాలికి చెందిన మహమ్మద్ పర్వేజు ద్దీన్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ షాదుల్లా నగర్ లో మజీద్ ఎదురుగా గల సర్వే నెం 428బై 1లో గల 12 వందల గజాలలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఆ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జెడ్సీ రవి కిరణ్ కు, సర్కిల్ ఉప కమిషనర్ సుల్తానాకు ఫిర్యాదు చేసినట్లుగా వారు తెలిపారు. వెలసిన అక్రమనిర్మాణాలకు విద్యుత్, నీటి కనెక్షన్లు ఇవ్వరాదని ఆయా శాఖ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వికారాబాద్, నవంబర్ 4(నినాదం):** గ్రామాల అభివృద్ధిలో భాగంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య మంగళవారం జిల్లా పరిధిలో పలు నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. నవాబుపేట మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట గ్రామంలో 46 లక్షల నిధులతో జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మూలమడ గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 20 లక్షల నిధులతో కుమ్మరిగూడ గ్రామపంచాయతీ భవణానికి శంకుస్థాపన చేశారు. మాదారం గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనా నికి శంకుస్థాపన చేశారు. తిమ్మారెడ్డి పల్లిలో 10 లక్షల నిధులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రం నవాబుపేటలో 54 లక్షల నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగ గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మాదిరెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో పీ ఏ సీస్ చైర్మన్ రాంరెడ్డి, ఏ ఎం సి చైర్మన్ గీతాసింగ్, వైస్ చైర్మన్ బలవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రావుగారి వెంకట్ రెడ్డి, రఫీ, సీనియర్ నాయకులు చిట్టెపు మల్ రెడ్డి, నాగిరెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్లు నర్సింహారెడ్డి, ఖదీర్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశం, ఎంపి డివో అనురాధ, డి టి శ్రీలత, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవక్షించిన కార్పొరేటర్



**అల్వాల్, నవంబర్ 4 (నినాదం) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఇక్రిసెట్ కాలనీ లో 12 లక్షలతో కొనసాగుతున్న సి సి రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశిలించడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, స్థానికులు వెంకటరత్నం, అనురాధ మైకేల్ కొండయ్య నారాయణ, రామకృష్ణ, ఓం ప్రకాష్, శైలజ, శశికళ, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంపై ఘాటుగా స్పందించిన పైలేట్



**వికారాబాద్, నవంబర్ 4(నినాదం):** సోమవారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని మీర్జాగూడ సమీపంలో చోటు చేసుకున్న టిప్పర్, బస్సు ఢీ కొన్న సంఘటనపై తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలేట్ రోహిత్ రెడ్డి మంగళవారం ఘాటుగా స్పందించారు. రోడ్డు ప్రమాదానికి నిరసనగా తాండూర్ పట్టణంలో ప్రజలందరు రాజకీయాలకు అతీతంగా రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారికి సంఘీభావంగా ఆయన నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో ఆరాదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గం ప్రజలు 12 మంది బస్సులో ప్రయాణిస్తూ మృత్యు వడిలోకి వెళ్లారని విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి రోడ్డు విస్తరణ పనులు చేయకపోవడమే నని అన్నారు. 900 కోట్ల రూపాయలతో గత ప్రభుత్వం ఆయాంలో నిధులు మంజూరీ చేసి మెగా కంపెనికి టెండర్లు పిలిచినట్లు గుర్తు చేశారు. ఎన్ జి టి అభ్యంతరాన్ని భూచిగా చూపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం సరైనా విధంగా స్పందించి ఉంటే ఈ గోరాలు జరిగేవి కావని అన్నారు. పూడూరు మండలంలోని దామగుండం అరణ్యం లో నేవి రాడర్ ఏర్పాటు కోసం లక్షల వృక్ష సంపదను కోల్లగొడుతున్న తరుణంలో బిజాపూర్ రోడ్డు విషయంలో ఎందుకు వర్తించడంలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు ప్రారంభించి రోడ్డు నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజకీయాలకు అతీతం గా వేలాది ప్రజల సమూహంతో పాదయాత్ర చేసి సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో మరణాన్ని కలలోకూడా ఊహించు కొని పసికూనలు, యవ్వనస్తులు ప్రాణాలు కోల్పోయినా విధానం కంటనీరు పెట్టిస్తున్నాయని అన్నారు. తాండూర్ ప్రజలను శోకసంద్రంలో ముంచిన ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

# విద్యుదా ఘాతంతో హెూంగార్డ్ మృతి



**వికారాబాద్, నవంబర్ 4(నినాదం):** వికారాబాద్ ఎస్పీ కాయాలయం వద్ద మంగళవారం పోలీస్ వాహనాన్ని నీటితో శుభ్రం చేస్తుండగా విద్యుదా ఘాతానికి గురై చికిత్స పొందుతూ హెూంగార్డ్ శ్రీనివాస్ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ఆయనతో పాటు అదనపు ఎస్పీ రాములు తదితర పోలీసు అధికారులు ఉన్నారు. హెూంగార్డు మృతి పట్ల వారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి టిడబ్ల్యూజేఎఫ్ కృషి

**రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 4 (నినాదం) :** జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కృషి చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం గాజులరామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో కృషి చేసేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. ఏ రాజకీయ పార్టీలకు అనుబంధంగా లేకుండా ఒక స్వతంత్ర వ్యవస్థ లాగా జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుందని అన్నారు. కుత్బుల్లాపూర్ లోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా టిడబ్ల్యూజేఎఫ్ పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ స్థాయిలో ఐ ఎఫ్ డబ్ల్యు జె యూనియన్ కు అనుబంధంగా కొనసాగుతుందన్నారు. అనంతరం ఐ ఎఫ్ డబ్ల్యు జె 75వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కేకులు కట్ చేసి జర్నలిస్టులు పరస్పరం తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా, గడ్డమీది అశోక్, కుత్బుల్లాపూర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, గోవిందరావులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగంలో ఎదురైతున్న సవాళ్లు

**అధిగమించేందుకు ప్రత్యేక కార్యక్రమం**

**ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, బిట్స్ పిలాని డీన్ యోగీశ్వరి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్ 4,(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిట్స్ పిలాని సంయుక్తంగా ప్రగతి (ప్రోగ్రామ్ ఫర్ రూరల్ అడ్వాన్స్‌మెంట్ గ్రోత్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ ఇన్నోవేషన్ సెంటర్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని 50 మంది ఔత్సాహిక మహిళలకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా బిట్స్ పిలాని డీన్ యోగీశ్వరి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. మహిళల కోసం ఏర్పాటు చేయబడిన ఈ శిక్షణ కార్యక్రమంలో, ప్రస్తుత సమాజంలో మహిళలు వ్యాపార అభివృద్ధిలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించే మార్గాలు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందే విధానం, పొందిన రుణాలను సద్వినియోగం చేసుకుంటూ విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన మెలకువలు వివరించబడ్డాయి. బిట్స్ పిలాని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఫైనాన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, జిల్లాలోని మహిళలందరూ మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారు నిర్వహించే వ్యాపారానికి ఒక ప్రత్యేక బ్రాండింగ్ ఉండాలని, ఆ ఉత్పత్తులు మంచి నాణ్యతతో ఉండాలని ఉద్ఘాటించారు. వ్యాపార అభివృద్ధి ద్వారా సమాజానికి కూడా మేలు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను జిల్లాలోని ఇతర మహిళలతో పంచుకొని వారికి కూడా మెలకువలు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ సాంబశివరావు, బిట్స్ డీన్ శ్రీమతి యోగేశ్వరి, డైరెక్టర్ సౌమ్య ముఖర్జీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఋషి కుమార్, ప్రొఫెసర్ సెంటర్ హెడ్ స్వాతి అలోక్, రిసోర్స్ పర్సన్ మహేష్ విశ్వనాథ్ (జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్), ఎస్.బి.ఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, డాక్టర్ వసుమతి (అసిస్టెంట్ ప్రొఫెసర్), ఎస్.బి.ఐ సుబ్రహ్మణ్యం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ పూర్వ ఆర్.బి.ఐ ఆంధ్ర బ్యాంక్ నుండి నిపుణులు శిక్షణ అందించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్

# గెలుపు ఖాయం : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని, మంచి మెజారిటీ సాధిస్తామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫగూడ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బలుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, లేబర్ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ స్కూల్‌లో ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం):** కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, సకల శుభాలకు గొప్ప మాసమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి పురస్కరించు కుని ముందస్తుగా నిర్వహించి నటువంటి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దీపాలను వెలిగించి శివుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, పవిత్రమైన కార్తీకమాసంలో అనేక పూజలను, వ్రతాలను నిర్వహిస్తారని వీటివలన పాపాల నుండి విముక్తి పొందడమే కాకుండా అష్టైశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా వేదాల ద్వారా మనకు తెలుస్తుంది అని ఇప్పటికీ ఈ ఆచారాన్ని చాలా ప్రదేశాలలో పాటిస్తున్నారని చెప్పారు. ఈ మాసంలో ప్రతి దినం చాలా పవిత్రమైనదని ప్రతిరోజు కార్తీక పురాణాన్ని చాలా ప్రాంతాల్లో పఠించడం జరుగుతుందని ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగడం చాలా గొప్ప విషయమని కొనియా డారు. ప్రధానంగా ఈ మాసంలో దీపారాధన చేస్తారని దీపారాధన చేయడం వలన సకల శుభాలతో పాటు అనుకున్నటువంటి కార్యాలు విజయ వంతమవుతాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

**ఒకే శస్త్రచికిత్సలో కణితి తొలగింపు, సురక్షిత ప్రసవం**

**ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం రెట్టింపు**

**వైద్య సిబ్బందికి తల్లిదండ్రుల సన్మానం**



**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం):** జమ్మికుంట మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన బోగ భిక్షపతి – కరుణ దంపతుల కుమార్తె ప్రవళిక, అక్టోబర్ 30, 2025 గురువారం రోజున, హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇది ప్రవళిక కు రెండవ కాన్పు కావడం విశేషం. ఆమె మొదటి ప్రసవం కూడా ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. అయితే, రెండవ గర్భధారణ సమయంలో, ప్రవళిక గర్భాశయంలో కణితి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రి పై ఉన్న అపార నమ్మకంతో, ప్రవళిక కుటుంబసభ్యులు ఇక్కడే చికిత్సకు మొగ్గు చూపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అత్యంత నైపుణ్యంతో, ఒకే శస్త్రచికిత్సలో కణితి తొలగింపు మరియు ప్రసవం రెండింటినీ విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో, గర్భాశయాన్ని తొలగించకుండానే కణితిని తొలగించి, ప్రవళిక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, క్లిష్టమైన చికిత్సలు కూడా సురక్షితమైనవి, నమ్మకమైనవని మరోసారి రుజువైందని ప్రవళిక భర్త మంతెన ప్రవీణ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిపై తమకున్న నమ్మకం రెట్టింపు కావడంతో, ఆయన మంగళవారం రోజున ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి, స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గడ్డి మందు తాగి హాస్టల్ విద్యార్థులు ఆత్మహత్యాయత్నం

**విద్యార్థి సంఘాల ఆందోళన**

**ఉపాధ్యాయులే కారణమంటున్న తల్లిదండ్రులు**



**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం)** ఉపాధ్యాయులు మందలించడంతో తీవ్రమైన స్థాపన చెందిన ఇద్దరు హాస్టల్ విద్యార్థులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కలకలం సృష్టించింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియంలో తొమ్మిదో తరగతి చదువుతున్న వీణవంక మండల కేంద్రానికి చెందిన కేతిరి రామ్ చరణ్, బండి చరణ్ కుమార్ ఇద్దరు విద్యార్థుల ప్రవర్తన సరిగా లేకపోవడంతో వార్డెన్ ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై ప్రిన్సిపాల్ విద్యార్థులను మందలించడంతో మనస్తాపం చెంది పాఠశాల నుండి ఉపాధ్యాయులకు తెలియకుండా బయటికి వెళ్లి గడ్డి మందు తీసుకుని వచ్చి సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగారు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది హుటాహుటిన పట్టణం లోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థులు పురుగుల మందు తాగిన విషయంపై ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట కూర్చుని నిరసన వ్యక్తం చేస్తుండడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఎలాంటి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

**ఉపాధ్యాయులే కారణం...**

తమ పిల్లలను ఎస్వీ పాఠశాల ఉపాధ్యాయులు ప్రతినిత్యం మందలించడంతోపాటు ఇబ్బందులకు గురి చేయడం వల్లనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని, పిల్లలు రాత్రి పురుగుల మందు తాగిన విషయాన్ని తమకు తెలుపకుండా తెల్లవారుజామున తెలియజేయడం జరిగిందని ఆరోపిం చారు. తమ పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి హేమలత, హుజూరాబాద్ ఏసిపి మాధవి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి జరిగిన సంఘటనపై వివరాలు ఆరా తీశారు. హుజూరాబాద్ మెజిస్ట్రేట్ పద్మ సాయి శ్రీ విద్యార్థుల వద్దకు వచ్చి విద్యార్థుల వాంగ్మూలాన్ని సేకరించారు .సంఘటన విషయంలో పూర్తి వివరాలు సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

**మైనర్ పిల్లలకు గడ్డి మందు ఎలా విక్రయిస్తారు..?**

జమ్మికుంట ఎస్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం రాత్రి గడ్డి మందు ఒక ఫెర్టిలైజర్ షాపు యజమాని ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. కనీసం 17 సంవత్సరాలు కూడా లేని మైనర్ పిల్లలకు గడ్డి మందు ఫెర్టిలైజర్ షాప్ యజమాని ఎలా విక్రయిస్తారని జోరుగా చర్చ జరుగుతుంది. ఈ విషయంపై ఇంటెలిజెన్స్ వర్గాలు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. చిన్నపిల్లలకు గడ్డి మందు విక్రయించిన షాపు యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్, నవంబర్ 4(నినాదం):** ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూని వర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్‌అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని.. గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం):** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య, 8వ తరగతి చదువవుతన్న గాదం సుధీక్ష ఇటీవల రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని రెండవ రౌండ్ కు ఎంపికయ్యారనీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాలాజి తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు.. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక కాబడిన మొదటి 91 విజేతలలో పారమిత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రధానో పాధ్యాయులు బాలాజీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యే గంగులను కలిసిన అర్బన్ బ్యాంక్ పాలకవర్గం



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం):** ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మెన్, పాలకవర్గ సభ్యులు మంగళవారం రోజున మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగులను వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు, సభ్యులకు శాలువ కప్పి సత్కరించి వారిని ఎమ్మెల్యే అభినందించారు . బ్యాంకు అభివృద్ధి తో పాటు ఖాతా దారులకు మంచి సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్ర రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## అత్యవసర 108 సత్వర సేవలు హర్షణీయం



**వెల్గటూర్, నవంబర్ 04 (నినాదంన్యూస్):** వెల్గటూర్ మండలం లో అత్యవసర సమయంలో 108 సిబ్బంది అందించే సేవలు హర్షణీయమని, జగిత్యాల జిల్లా 108 అంబులెన్స్ కో ఆర్డినేటర్ ఐలయ్య అన్నారు. మంగళవారం రోజున మండలంలో 108 సిబ్బంది అందిస్తున్న సేవలను, ఔషధాల రికార్డులు, పరికరాల పనితీరుని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు అందించారు. వాతావరణంలో వచ్చే మార్పులతో ఆస్తమా రోగులు,గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడేవారు తీవ్ర అస్వస్థతకు గురవుతారని, సరిపడా ఆక్సిజన్,ప్రథమ చికిత్స అందించడంలో తాత్సారం ఉండకూడదని అన్నారు. రోగులకు సరైన సమయంలో సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 108 సిబ్బంది ఈ ఎమ్ టి అనిల్ కుమార్,పైలట్ రాజ శేఖర్ పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం

**శాతవాహన విశ్వవిద్యాలయం లో 2వ స్నాతకోత్సవం ముస్తాబైన యూనివర్సిటీ**

**హాజరుకానున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

**అచర్య యు.ఉమేష్ కుమార్ ఉపకులపతి శాతవాహన యూనివర్సిటీ**



**కరీంనగర్ , నవంబర్4(నినాదం):** శాతవాహన యూనివర్సిటీలో ఈ నెల 7న శుక్రవారం 2వ స్నాతకోత్సవం కన్వోకేషన్ నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శాతవాహన విశ్వవిద్యాలయం లో 7 వ తేదీన జరిగే 2వ స్నాతకోత్సవం నీ వివరిస్తూ, ఆచార్య యు .ఉమేష్ కుమార్ ఉపకులపతి మంగళవారం యూనివర్సిటీలో సెనెట్ హాల్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్యక్రమం యొక్క వివరాలు వెల్లడించడం జరిగింది. ఈ నెల 7న ఉదయం 9.30 లోపు ఎవరికీ కేటాయించిన స్థానాల్లో వారు కూర్చోవలసిందిగా కోరారు. గవర్నర్ పర్యటన ఉదయం 10 గం ల కి కార్యనిర్వాహక మండలి సభ్యులు అధ్యాపక డీన్ల రాక ఉంటుంది. కార్యనిర్వాహక మండలి సమావేశం జరుగుతుంది. ముఖ్య అతిథి వక్త వక్త రాక . తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్, గౌరవాధ్యక్షుడు రాక ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌తో గ్రూప్ ఫోటో., స్నాతకోత్సవ ఊరేగింపు ఉంటుం ది. ఊరేగింపు వేదికను చేరుకుంటుంది.11.25 కి జాతీయ గీతం ఆలాపన అనంతరం స్నాతకోత్సవం ప్రారంభం పీహెచ్డీ డిగ్రీలు, బంగారు పతకాల ప్రదానం. చేసిన అనంతరం ముఖ్య అతిథి ప్రసంగం ఉంటుంది, ఛాన్సలర్ సందేశంతో స్నాతకోత్సవం ముగింపు తర్వాత జాతీయ గీతం ఆలాపనతో కార్యక్రమం ముగింపు ఉంటుంది అని తెలిపారు. అతిథులు ఈ కార్డును ప్రవేశ ద్వారం వద్ద చూపించి ఉదయం 10. గంటలలోపు తమ సీట్లలో కూర్చోవాలని అభ్యర్థించారు. పిల్లలు, మొబైల్ ఫోన్లు, కెమెరాలు, బ్యాగులు మొదలైనవి అనుమతించబడవు. దయచేసి భద్రతా సిబ్బంది ఇతర పర్యవేక్షకులతో సహకరించండి. అన్నారు. స్నాతకోత్సవ ఊరేగింపు హాలులోకి ప్రవేశించే సమయంలో, జాతీయ గీతం వినిపించే సమయంలో ఊరేగింపు హాలు నుండి బయలుదేరే సమయంలో అతిథులు లేచి నిలబడాలని అభ్యర్థించారు. ఈ విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ సిబ్బంది, పిఆర్‌ఓ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

**- పత్తి కొనుగోళ్లపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష**



**వేములవాడ, నవంబర్ 04(నినాదం) :** పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పత్తి కొనుగోళ్లు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సీసీఐ, మార్కెటింగ్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. ఏఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సీసీఐ సీపీఓ రఘురామ్, అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ అధికారులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.


## కండిషన్ లేని బస్సులు నడిపితే కఠిన చర్యలు



**మిర్యాలగూడ నవంబర్ 4( నినాదం)** కండిషన్ లేని స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళ వారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో స్కూల్ బస్సు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలు పాటించని స్కూల్ బస్సు డ్రైవర్లతోపాటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు స్కూల్ విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి బస్సులను నడిపితే సహించబోమన్నారు ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్యాసింజర్లను ఎక్కించిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుంటే యాజమాన్యాలపై చర్యలు ఉంటాయన్నారు డ్రైవర్లు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన కఠినంగా శిక్షిస్తామన్నారు

## శ్రీ వర్షిత కుటుంబానికి అండగా స్వేరోస్

**-మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆకినపల్లి శిరీష**



**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం):** వంగర గురుకుల పాఠశాలలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన ఆకినపల్లి శిరీష. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ, స్వేరోస్ ద్వారా ఎంతో మంది ఉన్నత విద్యకు చేయూతనిచ్చిన స్వేరోస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం శ్రీ వర్షిత కుటుంబాన్ని కలిసి ఓదార్చడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. శ్రీ వర్షిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఇలాంటి ఘటన మరెక్కడ కూడా పునరావృతం కాకూడదని ఆమె అన్నారు. అనంతరం స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ చైర్మన్ మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో వారి కుటుంబానికి ఫోన్లో మాట్లాడించి ఓదార్పు అందించడం జరిగిందని తెలిపారు. శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు స్వేరోస్ అండగా ఉంటారని ధైర్యంగా ఉండాలని వారికి సూచించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్స్ స్వేరో మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకినపల్లి శిరీష , రాష్ట్ర కో కన్వీనర్ గడప రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు ఎర్ర ప్రదీప్, సీనియర్ స్వేరో వెంకన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం

**తడిసి ముద్దయిన వరి ధాన్యం**



**జమ్మికుంట, నవంబర్ 4 (నినాదం):** వాతావరణంలో వచ్చిన మార్పుల ఫలితంగా ఆకాలంగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొని వచ్చిన వరి ధాన్యంకు గిట్టుబాటు ధర కోసం రైతులు యార్డులో దాన్ని ఆరబోశారు. తేమశాతం ఎక్కువగా ఉందని అధికారులు కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం బస్తాల వద్దనే పడిగాపులు కాస్తున్న రైతన్నల కు ఒక్కసారిగా వర్షం పడడంతో రెండు రోజులుగా ఆరబెట్టిన కష్టం పూర్తిగా నేల పాలైపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రైతులు తీసుకుని వచ్చిన ధాన్యం వర్షపు నీరు కొట్టుకొని పో తుంది. మార్కెట్కు తీసుకుని వచ్చినప్పుడు తేమశాతం తక్కువగా ఉన్న కొనుగోలు చేయడం లేదని వర్షం వల్ల తేమ శాతం పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, మార్కెట్కు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లుల్లోకి తరలించాలని ఆమె ఆదేశించారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్ల నిలుపుదల



**జమ్మికుంట, అక్టోబర్ 4 (నినాదం):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో ప్రైవేటు కొనుగోళ్లతో పాటు జిన్నింగ్ మిల్లులలో సిసిఐ కొనుగోళ్లను నిలిపి వేస్తున్నట్లు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులకు సంబంధించి సిసిఐ నియమ నిబంధనకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నందున ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చేంతవరకు రైతులు పత్తిని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకొని రావద్దని, అదేవిధంగా కపాస్ కిషన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోకూడదని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు వ్యవసాయ మార్కెట్ కు తమ ఉత్పత్తులను తీసుకొని రాకూడదని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఏఎస్ఐ ఆర్థిక చేయూత




**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 4 (నినాదం):** జగిత్యాల పట్టణానికి చెందిన మార రమేష్ మార వసంతలు చిన్న కిరాణం దుకాణం నడిపిస్తూ కిరాయికి ఉంటున్నారు. ఈ సందర్భంగా వారి సంపాదన అంతంత మాత్రమే ఇల్లు లేదు, జాగా లేదు, చేతిలో చిల్లిగవ్వ లేదని, రమేష్ గత ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని మందులు వాడిన తగ్గలేదని హెర్నియా కూడా వచ్చిందని ఆపరేషన్ వెంటనే చేయాలని దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పిడంతో చికిత్సకు చేయూత నివ్వమని అడగగా ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల ద్వారా సేకరించిన 47,969/- రూపాయల సహాయం సేకరించిన. రూపాయలను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ యం.డి. ఆరిఫ్ అలీ ఖాన్ చేతుల మీదుగా అందజేసినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ యం.డి. ఆరిఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ శ్రీనివాస్, చేస్తున్న మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన సేవలను కొనియాడారు, భవిష్యత్తులో ఇంకా చాలా సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని కోరుకుంటున్నాని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**కరీంనగర్, నవంబర్ 4(నినాదం):** జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. బాపురావు మాట్లాడుతూ,ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలన్నారు.

## ఆర్ టీ సి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ

**-సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఓరిగంటి రమణారావు, ఎన్నిక**



**కరీంనగర్, నవంబర్ 4(నినాదం):** కరీంనగర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రేకుర్తి స్వాగత్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన కమిటీ ఎన్నిక. జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి రిటైర్డ్ ఉద్యోగులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా ఓరిగంటి రమణారావు జగిత్యాల వాసిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రమణారావు మీడియాతో మాట్లాడుతూ నాకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి నా పదవికి న్యాయం చేస్తానని అన్నారు. విశ్రాంతి ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున అన్ని వసతులు కల్పించేలాగా చూస్తానని ఉద్యోగులకు పిఆర్సి, ప్రావిడెంట్ ఫండ్, బకాయిలు, ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తానన్నారు.

## నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్‌కు మహాదేవపూర్ ఉపాధ్యాయులు



**మహాదేవపూర్ అక్టోబర్ 4, (నినాదం):** చత్తీస్గడ్ రాష్ట్ర రాజధాని రాయపూర్ లో ఈ నెల 5 నుండి 8వ తారీకు వరకు జరిగే నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్ కు మహాదేవపూర్ జిల్లాపరిషత్ బాలుర, బాలికల పాఠశాల ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర , బాలికల పాఠశాలల్లో సైన్స్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ రెడ్డి, మడక మధు లు పాల్గొననున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 162 మంది సైన్స్ ఉపాధ్యాయులు ఎంపికగా తెలంగాణ నుండి ముగ్గురికి అవకాశం రాగా అందులో ఇద్దరు ఉపాధ్యాయులు మహాదేవపూర్ పాఠశాల ఉపాధ్యాయుల కావడం విశేషం. ఎన్ ఓ ఎస్ టి సి, ఇస్రో నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్, నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్, ఇండియన్ యంగ్ ఇన్వెంటర్స్ అండ్ ఇన్నోవేటర్స్ ఛాలెంజ్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ లో ప్రముఖ శాస్త్రవేత్తలతో సంభాషించడానికి అవకాశం కల్పిస్తూ యువ వర్ధమాన శాస్త్రవేత్తలను ప్రోత్సహించడానికి ప్రత్యేక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్ కు ఉపాధ్యాయులు ఎంపిక కావడం పట్ల ఎంఈఓ తో పాటు తోటి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## వైద్య ప్రదర్శనతో విద్యార్థుల్లో అవగాహన





**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 4 (నినాదం):** వైద్యప్రదర్శనతో విద్యార్థులలో అవగాహన పెరుగుతుందని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థు లకు వైద్యరంగం పట్ల ఆసక్తి కనపరచడానికి మెడ్ ఎక్స్ 2025 వైద్య ప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు తరగతి గదులలో నేర్చుకున్న పాఠ్యాంశాల వివరణతో పాటు ప్రయోగాత్మకంగా చూడటం వలన విద్యార్థులలో సృజనాత్మకత అలవరు తుందని పేర్కొన్నారు.

**సిపిఆర్‌పై అవగాహన...**
వైద్య ప్రదర్శనలో ముఖ్యంగా విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కలిగించామని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులకు ఎలా సిపిఆర్ చేయాలో విద్యార్థులు క్లుప్తంగా వివరించారని వెంటిలేషన్ శస్త్ర చికిత్స చేసేటప్పుడు ఆపరేషన్ థియేటర్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మానవ శరీరంలో వివిధ భాగాలు పనిచేసే విధానం గురించి వివరించామని అన్నారు.

**వైద్య ప్రదర్శన విజయవంతం...**
8, 9 ,10, మరియు ఇంటర్మీడియట్, ఫార్మసీ, నర్సింగ్, కళాశాల విద్యార్థులు సుమారు 6000 మంది రెండు రోజుల మేడ్ ఎక్స్ 25 ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారని సహకరించిన కళాశాల పాఠశాల యాజమాన్యాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వైద్య విభాగాల అధిపతులు వైద్యులు చిన్నం గీత, శ్రీకాంత్ బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకట దుర్గా, శివప్రసాద్ ,గురు రాజ్ ,తరుణి, జిమియా, ఈశ్వరమ్మ, జల్లి పద్మజ ,బుక్కె ఆనంద్ కుమార్ ,సతీష్, అరుణకుమారి, సూపర్ఇంటెండెంట్ ఈశ్వర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**





వనపర్తి ప్రతినిధి, నవంబర్ 4 (నినాదం): బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని,వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించ డం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలిపారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్య వివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాల ను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితం లో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకా శం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యతో పాటు ఒకేషనల్ కోర్సులో ప్రావీణ్యత కలిగి ఉండాలి



**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**నల్గొండ ప్రతినిధి నవంబర్ 4 (నినాదం) :** విద్యార్థులకు అకాడమిక్ విద్యతో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం రాంనగర్ లో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ పై విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతో పాటు, ఒకేషనల్ కోర్సులలో అభి వృద్ధి పరచాల్సిన అవసరం ఉందని, అంతేకాక వారికి క్రియేటివిటీ కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు .ఇంజనీరింగ్, మెడిసిన్‌లలో సైతం కొత్త టెక్నాలజీ అభివృద్ధి కావడం వల్ల అనేక మార్పులు చేసుకుంటున్నాయని ,భవిష్యత్తులో పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు ఇవి విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ , కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో చదివే ఇంటర్, 9, 10 తరగతుల విద్యార్థులకు బ్యాచుల వారిగా సెట్విన్ ద్వారా ఒకేషనల్ శిక్షణ పై వారి విద్యాసంస్థల్లోనే శిక్షణ ఇస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా ఇచ్చే కోర్సులలో వెబ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ఎడ్యుకేషనల్, టెక్నికల్ కోర్సులు ఎన్నో ఉన్నాయని తమ అభ్యర్థన మేరకు సెట్విన్ మొత్తం ఫీజులో సగం ఫీజు రాయితీగా ఇవ్వనుందని, తక్కిన 50% ఫీజును కూడా కట్టలేని నిరుపేద విద్యార్థులకు జిల్లా యంత్రంగా తరపున ఫీజు చెల్లిస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా వారంలో నాలుగు రోజులు ఒకేషనల్ కోర్సులపై శిక్షణ నిర్వహిస్తామని, కేవలం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు మాత్రమే శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, పాఠశాల పూర్తయిన తర్వాత ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి విద్యలో శిక్షణ పొందాలని కోరారు.
విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న కోర్సులను ఎంపిక చేసుకుని శిక్షణ పొందవచ్చని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు, క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థానాన్ని పొందేందుకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. ఇటీవల కాలంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, దేశ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడాన్ని ఆమె గుర్తు చేశారు.

## ఈవీఎం గోదాం తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వివి ప్యాట్, ఈవీఎం గోదాంలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంకు వేసిన తాళం సీల్ పరిశీలించారు. అనంతరం బందోబస్తు, తనిఖీ రిజిష్టర్‌లలో సంతకాలు చేశారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలే

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కాళేశ్వరం అభివృద్ధి పనులలో పురోగతి, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వ హించిన టెలీ కాన్ఫరెన్స్‌లో రెవె న్యూ, పంచాయతీరాజ్, కాటారం సబ్ కలెక్టర్, విద్యుత్, ఈఓ కాళేశ్వరం, డీపీఓ, సీపీఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డ బ్ల్యూఎస్, ఇరిగేషన్-1, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం అభివృద్ధి పనుల లో అమలు వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్య వేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్‌డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్డ్ పనులకు సంబంధం చిన ఫోటో డాక్యుమెంటేషన్ అందించేయాలి కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో సమన్వ యంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారా సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**-తిరుమలగిరి అశోక్**



**మిర్యా లగూడ నవంబర్ 4( నినాదం ):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే దుస్థితి లేకుండా పోయింది ఎంతోమంది పేద విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజు వేధింపులకు గురిచేస్తున్నారు అలాగే కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులకు మరియు ఉద్యోగ అవకాశాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ఆయన హెచ్చరించారు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమై కూలి పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడింద అన్నారు. పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడమే కాక ఎమ్మెల్యే కార్యాలయాలను ఎంపీ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.... పగిడి జీడయ్య యాదవ్, తాళ్లపల్లి సురేష్, మహేష్ గౌడ్, రవి నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల పురోగతి సమగ్ర నివేదికలు తయారు చేయాలి

**ట్రైనీ అధికారుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్ వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు,మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకల గడ్డ, మహాముత్తారం మండలం ములుగుపెల్లిలో పంచాయతీలలో పర్యటన ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళిక లు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాలలో బస చేయాల్సి ఉంటుందని ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణ కు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

**గాలికుంటు వ్యాధి**

## నివారణ టీకాలు వేయించాలి

**-జెడిఎహెచ్ డాక్టర్ రమేష్**



**మిర్యాలగూడ నవంబర్ 4(నినాదం):** మిర్యాలగూడ మండల పరిధిలోని దొండవారిగూడెం కొత్తగూడెం గ్రామాలలో ఆవులు, గేదెలకు సుమారు 881 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మంగళవారం టీకాల కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జివి.రమేష్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు మండల పరిధిలోని మిర్యాలగూడ పట్టణం, చింతపల్లి, ఆలగడప, అవంతిపురం, బాదలపురం, సుబ్బారెడ్డి గూడెం, తుంగపాడు, వెంకటాద్రిపాలెం,జప్తివిరప్పగూడెం, చిల్లాపురం, ఉట్లపల్లి, యాద్గారుపల్లి, గ్రామాలలో గల 9,538 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పూర్తయిందని. కార్యక్రమం ఈ నెల 15 వరకు చేయడం జరుగుతుందన్నారు. పశుపోషకులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గరమాదేవి తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ జూలకంటి వెంకటరెడ్డి, డాక్టర్ బి.శంకర్రావు, డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, జెవిఓ కృష్ణ, ఎల్ఎస్ఏలు నాగరాజు యాదవ్, నాగేందర్, రమ్య, శ్రీకాంత్, విఏ అజ్గర్, ఓయస్ లు, గోపాల మిత్రలు, మైత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగమోత్కూర్ అంగన్వాడీలో బేటీ బచావో బేటీ పడావో



**మిర్యాలగూడ నవంబర్ 4(నినాదం):** దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ జడ్పీ హై స్కూల్ లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఒ ఎన్.చంద్రకళ మాట్లాడుతూ కిశోర బాల, బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్, అక్రమ దత్తత గురించి వివరించారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ జి. నాగమణి, హెచ్ఎం వినోద్ కుమార్, హై స్కూల్ టీచర్స్ ఎల్.నగేష్, ఎన్.జనార్ధన్ కె.నాగేందర్ రెడ్డి, ఎన్.అనంతరెడ్డి,బ్లాండిన, గురువయ్య, ఆనంద్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ హేమలత, షాకిరాబాను ,కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధితోనే మహిళ సాధికారిత

**- సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆర్థికాభివృద్ధితోనే మహిళా సాధికారిత సాధ్యమని, మహిళలు చట్టాలను ఉపయోగించుకొని ఎదగాలని, రక్షణ పొందాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సాధికారత అనే అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాలను దుర్వినియాగం చేయాలనీ చూస్తే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కోర్టులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు. జీవులన్నింటిలోకెల్లా మనుషులే తెలివైనవారని అయినప్పటికీ క్షణికావేశాలతో జీవితాలను ముగిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ తమ కుటుంబాలను చక్కగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. స్త్రీ తనకు తనే బలం అని మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 9 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తిచేసిన పదిహేను మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్, శిక్షణ సర్టిఫికెట్లు అందచేశారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవి రాజ్, సమన్వయ కర్త రాజకుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, మహిళలు పాల్గొన్నారు.

## పత్తి రైతుల ఆందోళనకు మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మద్దతు

**మునుగోడు నవంబర్ 4 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండలంలోని, ఎర్రగగ్గడ్లపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆగ్రో పత్తి మిల్లు ముందు పత్తి రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మర్రిగూడ మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తి దిగుబడిని ఎకరాకు 12 క్వింటాల నుండి 7 క్వింటాలకు తగ్గించడం రైతుల పట్ల తీవ్ర అన్యాయమని అన్నారు. రైతులు శ్రమించి ఆరుగానాలు పండించిన పత్తికి సరైన న్యాయమైన ధర ఇవ్వకపోవడం, ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకపోవడం రైతులను కష్టాల్లోకి నెట్టిందని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతుల మధ్య దళారి వ్యవస్థ ఉందని ప్రభుత్వం చెబితే, దానికి ఆధారాలు చూపాలి. రైతుల పట్ల మోసపూరిత వ్యాఖ్యలు చేయడం తగదని తడిసిన పత్తిని వెంటనే కొనుగోలు చేసి, పత్తి మిల్లు వద్దకు ఎంత వచ్చినా నిర్దేశిత ధరలకు కొనుగోలు చేయాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం రైతులకు కార్పెట్లు, పడాలు లేదా ఎలాంటి సహాయక సామగ్రి అందజేసిందా?" అని అడిగి, రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఖండించారు.

## ఓటమి భయంతో రేవంత్ కొత్త ఒరవడి !



**మునుగోడు నవంబర్ 4 (నినాదం) :** మనం గమనించినంతలో ఉమ్మడి రాష్ట్రంలో , తెలంగాణా రాష్ట్రంలో ఎన్నో ఉపఎన్నికలు వచ్చాయి. రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఏదో ఒక చోటా బహిరంగ సభ లేదా ఓ రోడ్ షో అటెండ్ అయ్యేది. మిగతా అంతా మంత్రులు, ఎమ్మెల్యేలు , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రచారంలో పాలొనడం ఆనవాయితీ !!రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం రోజూ సాయంత్రం సాగుతుంది !. గాలికొదిలేసిన , ఉచిత బస్సు ' మినహా చెప్పుకునేందుకు ఏదీ లేదు. ఓ రోడ్డు వేశాం , ఓ బడి కట్టాం , ఓ డ్రైనేజీ కట్టాం , ఓ బ్రిడ్జ్ కట్టాం అనే చెప్పుకునే పరిస్థితి లేదాయే రేవంత్ రెడ్డికి !! కల్వ కుంట్ల కవిత ముచ్చట మాట్లాడే రేవంత్ రెడ్డి. మంత్రి కొండా సురేఖ మొన్నటి ముచ్చట మాట్లాడడు , చీటికీమాటికి వుండే కరెంట్ కోతల ముచ్చట చెప్పడు , మంత్రుల అవినీతి చెప్పడు , యువతకు ఉపాధి ఏది, తులం బంగారం , పింఛన్ల పెంపుపై మాటల్లేవ్,ఆరు గ్యారెంటీల కార్డుతో ఓట్లడిగే దమ్ములేదు ముఖ్యమం త్రికి . గొప్పగా చెప్పుకునే హైడ్రా గురించి చెప్పడేంది !! నీ మంత్రులను ,నిన్ను జనం తిడుతున్నరు కదా !! ఒట్టేయడానికి ఒక్క దేవుని గుడి లేదా ! ఇప్పుడు ఒట్టు వేసి చూడు !. అభివృద్ధి చేశానని చెప్పుకునే ధైర్యం లేదాయే !. ఉన్న ఎమ్మెల్యేలు నిధులు లేవని మొత్తు కుంటుండ్రు, ఇక జూబ్లీహిల్స్ కు ఏం ఇస్తావ్ !. మైనారిటీ కోటాలో అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చినా. ఎం ఐ ఎం మద్దతిచ్చినా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఓటమి గ్రహించిన రేవంత్ తన పీఠంకు ఎసరొస్తుందని, త్వరలో ఎమ్మెల్యేల అన ర్హతతో వచ్చే ఉపఎన్నికల్లో పార్టీ తుడిచి పెట్టుకొని పోతుందని భయంతో వణుకు పుడుతుంది ! ప్రచారానికి కె టి ఆర్,హరీష్ రావు , ఇతర నాయకులను చూస్తేనే నీకు వెన్నులో వణుకు పుడుతుంది. ఇక కె సీ ఆర్ రొస్తే !! అందుకే అంటారు ' సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం ' అని.

## మౌలిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పర్యటించాలి



**నల్లబెల్లి, నవంబర్ 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తక్షణమే పర్యటించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, బీసీ నాయకులు మామిండ్ల అయిలయ్య, ఎండీ నన్నే సాహెబ్, కోలా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన కుమారస్వామి మాట్లాడుతూ,నల్లబెల్లి ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, పాత సైడ్ కాలువలు కూలిపోయి మట్టితో నిండిపోయి పిచ్చి మొక్కలతో నిండిపోయాయని తెలిపారు. డివైడర్ సిస్టమ్‌తో వేసిన సీసీ రోడ్డు నిర్మాణంలో ప్రమాణాలు పాటించకపోవడం వల్ల విద్యుత్ స్తంభాలు రోడ్డులో అడ్డంగా ఉండి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. అంతర్గత రహదారులు తగినంత వెడల్పుగా లేకపోవడంతో వాహనాలు సులభంగా వెళ్లలేని పరిస్థితి ఉందని, సైడ్ కాలువలు లేక వర్షపు నీరు, డ్రైనేజీ నీరు కలిసిపోవడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.డివైడర్‌లో నాటిన మొక్కలు సంరక్షణ లేక ఎండిపోయాయని, వాటి స్థానంలో గడ్డి మొక్కలు పెరిగిపోతున్నాయని తెలిపారు. రహదారి అందాన్ని, రాత్రి భద్రతను కాపాడటానికి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంగా ఉన్న నల్లబెల్లికి చుట్టుపక్కల 31 గ్రామ పంచాయతీల ప్రజలు ప్రతిరోజూ వస్తున్నందున, రహదారి విస్తృతంగా ఉన్నప్పటికీ వినియోగంలో అసౌకర్యంగా మారిందన్నారు. ప్రతి సోమవారం జరిగే సంతకు ప్రత్యేక స్థలం లేక రోడ్డు మీదే వ్యాపారులు వ్యాపారం చేయడం వల్ల తీవ్ర రద్దీ ఏర్పడుతోందని, దీంతో వాహనాలు, బస్సులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ, పాఠశాలల ప్రాంగణాల్లో సీసీ లేకపోవడం వల్ల నీరు నిలిచి ప్రజలకు, అధికారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే సీసీ రోడ్లు వేయాలని కోరారు. సంతకు ప్రత్యేక స్థలం సేకరించి, అక్కడ మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ వృత్తిదారులకు ప్రతి మండల కేంద్రంలో 50 వ్యాపార కేంద్రాలు నిర్మించాలనే హామీ అమలు చేయాలని, దానికోసం స్థల సేకరణ చేపట్టాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని కోరారు.

## రైతు ఆత్మహత్య



**నల్లబెల్లి నవంబర్ 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నాగ రాజుపల్లి గ్రామానికి చెందిన రైతు పిండి కొము రయ్య (56) అప్పుల భారం తట్టుకోలేక నిన్న సోమవారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నెల కొల్పింది. వివరాల ప్రకారం, నిన్న సోమవారం మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో కొమురయ్య తన పొలంలో గడ్డి మందు ప్యారాక్వాట్ తాగి అక్కడే కుప్ప కూలి పోయారు. సాయంత్రం 4 గంటల సమయంలో పొలం పక్కగా వెళ్తున్న గ్రామస్తులు గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు.చికిత్స పొందుతూ ఈ రోజు మంగళవారం తెల్లవారు జామున ఆయన మరణించారు. మృ తుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**7న నిరసన దీక్ష విజయవంతం చేయండి**

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవన్ రాజు**



**మంథని, నవంబర్ 4 (నినాదం):** ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సి.వి జీవన్ రాజు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 7న హైదరాబాదులో నిరసన దీక్ష ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం పెన్షనర్లను నిర్లక్ష్యం చేసి నెల మొదటి తేదీన పెన్షన్ ఇవ్వకుండా రావాల్సిన బకాయిలను వాయిదాల రూపంలో చెల్లిస్తూ సంఘాల ప్రతినిధులను కనీసం కలిసే అనుమతి ఇవ్వకుండా ఈ హెచ్ ఎస్ అమలు చేయకుండా ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. పెండింగ్లో ఉన్న డిఆర్ బకాయిలతో సహా నగదు రూపంలో చెల్లించాలని, పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని. పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 7న హైదరాబాద్ లో నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టినామని ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమరాజు, ఉపాధ్యక్షులు కే దేవేందర్, ఎన్నికల అధికారి ఏ నరసింహారావు, ఉపాధ్యక్షుడు ఆర్ మారుతీ రావు, మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి చందుపట్ల సుధాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మారుపాక సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ పోలోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎరుకల పోశం, కుండెల శ్యామల మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుక్కడపు రామయ్య, రామడుగు శైలజ, పబ్లిక్ సెక్రటరీ ఖాజా మొయినుద్దీన్ లు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(నినాదం): రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, సి సి ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు, జిన్నింగ్ మిల్లులలో ఏర్పాట్లు, కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నిర్వహణ- రైతులకు అవగాహన, జిన్నింగ్ మిల్లులలో రక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సీజన్ పత్తి కొనుగోలుకు జిన్నింగ్ మిల్లుల యజమానులు, సి.సి.ఐ, మార్కెటింగ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఈ సీజన్ లో 3 లక్షల 30 వేల ఎకరాలలో పత్తి సాగు చేయడం జరిగిందని, 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర 8 వేల 110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని సకాలంలో కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా మొబైల్ యాప్ వినియోగంపై వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధకారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిన్నింగ్ మిల్లులలో తనిఖీలు నిర్వహించి రక్షణ పరమైన ఏర్పాట్లను పరిశీలించాలని, మిల్లు నిర్వాహకులకు తగు సూచనలు చేయాలని తెలిపారు. రవాణా శాఖ అధికారులు రైతులు పత్తి విక్రయించేందుకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. మిల్లులలో పని చేసే కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, సి సి ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పథ సంచలనలో పాల్గొన్న బిజెపి నేత ఎమ్మెల్యే ఏలేట





**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 4.(నినాదం):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పథ సంచలన్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీల గుండా నిర్వహించిన పథ సంచలన్ లో పాల్గొన్నారు. దేశ సేవలో పాత్ర ఎంతో కీలకమని అన్నారు. స్వయంసేవకులు ఎన్నో విపత్తుల్లో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ , జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ముఖ్య అతిథులు శ్రీరామ్ భరత్, రిటైర్డ్ సింగ్, చిటికేశ శ్రీనివాస్, నగర్ సంచాలక్ డా. ప్రమోద్ చంద్రారెడ్డి, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ 8 నాటికి పూర్తి చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**సీఎంఆర్ రైస్ డెలివరీలో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి**

**సి.ఎం.ఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష**



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 4(నినాదం) 2024-25 ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2024-25 ఖరీఫ్ పెండింగ్ సి.ఎం.ఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ,ఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి 99.5 శాతం సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీ పూర్తిచేసి సీఎంఆర్ డెలివరి లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని,దీనికి కృషి చేసిన మిల్లర్లకు,అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో మరో 29 ఏసికె రైస్ సరఫరా పెండింగ్ ఉందని, పెండింగ్ రైస్ డెలివరీ కూడా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. రబీకి సంబం ధించి రైస్ డెలివరీ కూడా గడువు లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత ఖరీ ఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కేటా యింపు కు బ్యాంకు గ్యారంటీ అం దించడం తప్పనిసరిగా ఉందని కల ెక్టర్ తెలిపారు.మిల్లర్లందరు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని కలెక్టర్ సూచిం చారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**డోర్నకల్/మరిపెడ నవంబర్ 04(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి నూతన ఎస్ఐగా వీరభద్ర రావు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం రోజునా మరిపెడ మండల పోలీస్ స్టేషన్లో మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా కృష్ణ నాయకులు మరియు వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.మరిపెడ మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ఇక్కడ ఉన్న ప్రజలందరూ మీకు అందరూ సహకరిస్తారని వారికి తెలియజేశారు. దానితోపాటు మరిపెడ మండలంలోని ఉన్న యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు వ్యసనాలకు పాటుపడకుండా మీరు తగిన జాగ్రత్తలు తీసుకుని వారిని కౌన్సిలింగ్ ఏదైనా ప్రోగ్రాం పెట్టి వారికి అవగాహన కల్పించే విధంగా యువకుల తరఫున మేము ఎప్పుడు మీకు సపోర్ట్ చేసే విధంగా ఉంటామని యువజన కాంగ్రెస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్,సీనియర్ నాయకులు భూక్యా కృష్ణ నాయక్ తెలియజేశారు.దానికి ఎస్ఐ సానుకూలంగా స్పందించి మీకు పూర్తి సహాయ సహకారాలు ఉంటుందని వారు తెలియజేయడం జరిగింది.

## మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలి


**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 04 (నినాదం)** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబం దిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని మంథని, సుల్తానాబాద్, గోదావరిఖని, ఓదెల, ధర్మారం,శ్రీరాంపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా,విద్యుత్, పారిశుధ్య పనులు డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం నగరంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సివరేజి, సెప్టిక్ ట్యాంక్, త్రాగునీటి సరఫరా,విద్యుత్ సరఫరా మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. 5 ఇంక్లైన్ కాలనీ లో అసంపూర్ణంగా వివిధ దశల్లో వున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులు నిర్మించుకునేలా అలాట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ రాజేశ్వర్ రావు,ఆర్ అండ్ బి ఇ.ఇ బావ్ సింగ్,రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యు డైస్‌పై శిక్షణ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గావుడే హనుమంతు ఆధ్వర్యంలో యుడైస్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గావుడే హన్మంతు మాట్లాడుతూ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, కిచెన్ గార్డెన్ మరియు పాఠశాల గ్రంథాలయాల వివరాలు యుడైస్ నందు ఆన్లైన్లో సరియైన విధంగా నమోదు చేయాలని సూచించారు. ఇట్టి వివరాలను ఈనెల 10వ తారీకు లోపల నమోదు చేసి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్, నానాజీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, సీఆర్పీలు దేవన్న, ప్రకాష్ , ఉల్లాజీ, ఎం ఆర్ సి సిబ్బంది సుమన్, ఉల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 4 (నినాదం):** ఫోక్సో కేసులో ఒకరికి 20 సంవత్సరాల కారాగార శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించిన జిల్లా జడ్జి శ్రీవాణి విధించినట్లు ఎస్పీ డా జి జానకి షర్మిలా వివరాలు తెలిపారు. 2020 సంవత్సరంలో కడెం మండలం చిన్న క్యాంపు కన్నాపూర్ గ్రామానికి చెందిన గట్టు గంగారం అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన 09 ఏళ్ల చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. ఈ ఘోర ఘటనపై కడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, ఈరోజు నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి శ్రీవాణి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.5,000/- జరిమానా విధించారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**నిర్మల్, (నినాదం):** ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో 05.11.2025 బుధవారం రోజు డయల్ యువర్ డి. ఎం. కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ప్రయాణికులు సూచనలు, సలహాలు, బస్సుల సమయాల మార్పు ఇంకా ఏమయినా ప్రజలు ఆర్టీసీ పరంగా మెరుగైన సేవలు అందించుటకు ప్రజల యొక్క అసౌకర్యాలను తొలగించుటకు నేరుగా డిపోమేనేజర్ తో మాట్లాడవచ్చని ఆయన పేర్కొన్నారు. 05.11.2025 రోజు ఉదయం 11 గం!! ల నుండి 12 గం!! ల వరకు 9959226003 లో మాట్లాడాలని ఆయన తెలిపారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి యువకుడు గల్లంతు

**నీటి ఉధృతికి కొట్టుకపోయిన యువకుడు**

**గాలింపు చర్యలు చేపట్టిన ఫైర్ సిబ్బంది**

**బాధిత కుటుంబానికి మంత్రి దుద్దిల్ల ఫోన్**



**మంథని నవంబర్ 3 (నినాదం):** మంథని పట్టణంలోని మర్రివాడకు చెందిన రవి కంటి సాయి (30) అనే యువకుడు సోమవారం ఉదయం గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లి గల్లంతయ్యాడు. ఈ సంఘటనపై రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాచారం అందుకున్న వెంటనే మంథని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది,మంథని మున్సిపల్ అధికా రులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. గల్లంతైన సాయి ఆచూకీ కోసం గోదావరిలో తీవ్రంగా శోధిస్తున్నారు. సాయంత్రం వరకు యువకుని ఆచూకీ లభ్యం కాలేదు.మంత్రి శ్రీధర్ బాబు గల్లంతైన వ్యక్తి కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పి, భరోసా ఇచ్చారు.

## పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠాపనకు విరాళం అందించిన అజయ్ గౌడ్



**సుల్తానాబాద్,నవంబర్ 04 (నినాదం):** సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవత ప్రతిష్ఠాపన మహోత్స వానికి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ పది వేల రూపాయల విరాళాన్ని అందించారు. త్వర లో పెద్దమ్మతల్లి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్ర మం నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ముదిరాజ్ సం ఘం సభ్యులు ఆహ్వాన లేక ఇచ్చి అజయ్ గౌడ్ ని ఆహ్వానించారు.

## యువకుడి మృతదేహం లభ్యం




**మంథని నవంబర్ 4 (నినాదం):** మంథని గోదావరి స్నానానికి వెళ్లి సోమవారం ఉదయం గల్లంతైన రావి కంటి సాయి (30) మృతదేహం మంగళ వారం మధ్యాహ్నం లభ్యమైంది. పోలీస్, రెవెన్యూ, ఫైర్, మున్సిపల్, సిబ్బంది రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టగా అన్నారం బ్యారేజ్లో మృత దేహం తెలియాడుతుందని సమాచా రం మేరకు ఫైర్ సిబ్బంది అధికారులు వెళ్లి బయటకు తీశారు. మృతదేహాన్నీ కుటుంబ సభ్యులు అధికారులు రవికంటి సాయి గా గుర్తించారు. అనంత రం మంథని ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించను న్నారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా మోహన్ శర్మ



**మంథని నవంబర్ 4( నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవన్ రాజు ఆదేశాల మేరకు మంథని మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా మంగళవారం అవధాని మోహన్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మంథని మండల అధ్యక్షుడిగా అవధాని మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల సుధాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మారుపాక సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోలోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎరుకల పోశం, కొండేల శ్యామల మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కుక్కడపు రామయ్య, రామడుగు శైలజ, పబ్లిక్ సెక్రటరీగా ఖాజా మొయినుద్దీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి నరసింహారావు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 4.(నినాదం):** నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, సోన్, మామడ, లక్ష్మణచందా, దిలావర్ పూర్, నర్సాపూర్, సారంగాపూర్, మండలాలకు చెందిన 90 మంది లబిదారులకు గాను రూ. 18,75,000/- ల చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల పాటు సి.సి.ఐ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 4(నినాదం):** రాబోయే 3 రోజుల పాటు జిల్లాలోని మార్కెట్ యార్డులు,సీ.సీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్స్,సి.సి.ఐ,ప్రైవేటు కొనుగోలు నిలిపి వేస్తున్నామని అసోసియేషన్ వారు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమస్యలు పరి ష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు.సీ.సీ.ఐ విధిం చిన నిబంధనలో ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 విధానం,పక్క జిల్లాల రైతులను అను మతి అనుమతించడం, పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీ.సీ.ఐ కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు పత్తి కొనుగోలు నిలిపే స్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ ప్రకటించడం జరిగిందని అన్నారు. అంశా లను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్,తీసుకు రాకూడదని, తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి కాటన్ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్, నవంబర్ 04 (నినాదం):** జాతీయస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలకు ఇండియ న్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. తె లంగాణరాష్ట్ర సాఫ్ట్ బేస్బాల్అసోసియేషన్ ఆధ్వ ర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో జరిగి న రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలోసుల్తానా బాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల సాయి గ ణేష్ పదవ తరగతి, ఎస్ సాత్విక్ 9వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడి లో జరి గే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిప ల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చ దువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారా యణ, శివ,సతీష్,మమత పాల్గొన్నారు.

## దేవాలయాల వద్ద బందోబస్తు



**నిర్మల్ ప్రతినిధి, (బాసర) నవంబర్ 4(నినాదం) :** జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రధానంగా బాసర సరస్వతి దేవి ఆలయం, తానూర్ లోని విఠలేశ్వర స్వామి ఆలయం, కదిలి పాపహరేశ్వర ఆలయం, నిర్మల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయం, దేవరకోట దేవస్థానం, వెంకటాపూర్ లోని మహాదేవ ఆలయం, శివకోటి మందిరాలు వంటి ప్రధాన దేవాలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయాలకు వెయ్యికి పైగా భక్తులు విచ్చేస్తారన్నారు.

## 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షూటింగ్ సెలక్షన్స్

**కోదాడ(నినాదం):** 2025- 26 అకాడమీ లో భాగంగా ఎస్ జి ఎఫ్ ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బాల బాలికల షూటింగ్ సెలక్షన్ ఈనెల 8వ తారీఖున కోదాడ పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లుగా సూర్యాపేట జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కిరణ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14, అండర్ 17సంవత్సరాల లోపు బాల బాలికలు ఎవరైనా షూటింగ్ పై ఆసక్తి ఉన్నట్లయితే తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు... అండర్ 14 కి 01.01.2012 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులని, అండర్ 17 కి 01.01.2009 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. క్రీడలో పాల్గొనబోయే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాల నుండి బోనఫైడ్ ,ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్ తీసుకొని ఎనిమిదవ తారీకు 10 గంటల లోపే రావాలన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించొద్దు..

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించేవారికి వేతనాల్లో కోత విధించాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల ప్రధాన వైద్యులతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఖచ్చితమైన సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు రోగులకు వేస్తున్న బెడ్‌షీట్లను మార్చాలని సూచించారు. రోగులకు అందించే ఆహారానికి స్పష్టమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సేవలపై రోగులు అభిప్రాయాలు చెప్పేందుకు ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన కలెక్టర్ చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో బాగంగా ఫైర్ ఎస్టింగ్విషర్‌ల గడువు ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, ఇప్పటి వరకు ధృవీకరణ ఎందుకు తీసుకోలేదని పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం కోసం జిల్లా వైద్య శాఖ ఆధీనంలో ఖాళీగా ఉన్న భవనాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోజుకు దాదాపు వెయ్యి మందికిపైగా వైద్యసేవలు అందుకుంటున్నారని పర్యవేక్షకులు డా. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రతి నెల 160%-%180 ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. అందులో సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌ల వివరాలు, ప్రమాదకర కేసులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారన్న అంశాలను కూడా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ ఉపయోగించటం లేదని గుర్తించి, లీకేజీల కారణంగా వినియోగం ఆగిపోయిందని వైద్యులు వివరిగా తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేసి సేవల్లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్ ఎం ఓ దివ్య అని విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల సౌమ్యంగా వ్యవహరించాలి

### స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్, నవంబర్ 4(నినాదం):** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులపట్ల మిల్లు ల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, వారితో సౌమ్యంగా వ్యవహరించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8 శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సి సి ఐ వెసులుబాటు కల్పించాలని ఆయన అన్నారు. మంగళవారము అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం, మార్కెట్ యార్డు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. 25,26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110 గా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తముగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేసినట్లు చెప్పారు. దాదాపు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేశారని అన్నారు. వికారాబాద్ జిల్లా లో మొత్తం 14 పత్తి మిల్లుల ద్వారా మొత్తం 14 సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.తేమ శాతము 8శాతం నుండి 12శాతం ఉంటే మద్దతు ధర రూ.8,110 నుండి 7,785 వరకు లభిస్తుందని అన్నారు. కేంద్రప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించిన్నట్లు చెప్పారు. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల్లో రైతులకు అవగాహన కోసం ఎ ఇ ఓ లు, వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మరియు మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేదని కేంద్రప్రభుత్వము ఆరు నవంబర్ నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి నిర్ణయము తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055.88 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరము క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిదిలో 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర,మార్కెటింగ్ అధికారి సారంగపాణి , వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్, మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

### రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో పాల్గొనరాదు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్ 4(నినాదం) :** జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మరియు సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.జిల్లాలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు మరియు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

### 2005నుంచే బీజాపూర్ జాతీయ రహదారిపై విస్తరణకు కృషి

### ప్రెస్ మీట్‌లో శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ళ, నవంబర్ 4 (నినాదం):** మంగళవారం ఉదయం చేవెళ్ళ మండల పరిధిలో ని మీర్జాగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని, ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని శాసనసభ్యులు కాలశాసన సభ్యులు కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో మంగళవారం చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందడం పలువురు గాయపడడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో కుటుంబాలకు, క్షతగాత్రులకు సానుభూతిని తెలిపారు. హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి గురుంచి 2005 మంచి కృషి చేస్తున్నానని,నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి పథకం ప్రారంభం చేసేందుకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి వచ్చినప్పుడు వినతి పత్రం అందించినట్లు గుర్తు చేశారు నాటి నుంచి నేటి వరకు ఈ రహదారి నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేవెళ్లకి వచ్చినప్పుడు చేవెళ్ల జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రతి పాదాలను పెట్టినట్లు వెల్లడించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోడ్డు నిర్మాణంకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర మంత్రులు భారత ప్రభుత్వం హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

NINADAM CINEMA

## రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ది హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.




## పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట






రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఏ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.

## థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి



ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్ష్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.

## పిఠాపురంలో.. అలా మొదలయ్యింది



తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్‌ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.

## దుల్కర్ సల్మాన్.. కాంత మూవీ






మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787